నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
శనివారం 14 ఫిబ్రవరి 2026 పేజీలు 8

## మూసిపై వంతెన నిర్మాణానికి
# కేంద్రం గ్రీన్‌సిగ్నల్

### వంతెన, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరికీ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి డాక్టర్ స్వామి



టంగుటూరు, మేజర్ న్యూస్ : టంగుటూరు బాపూజీ కాలనీ వద్ద మూసి నదీ పరివాహక ప్రాంతంలో వంతెన నిర్మాణం, జాతీయ రహదారి 16కి అనుసంధానం చేసేలా సర్వీసు రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి సంబంధిత అధికారులను ఆదేశించారు. టంగుటూరు బాపూజీ కాలనీ వద్ద మూసి నదీ పరివాహక ప్రాంతంలో వంతెన నిర్మాణం, జాతీయ రహదారి 16కి అనుసంధానం చేసేలా సర్వీసు రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి శుక్రవారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికీ లేఖ రాశారు. దీనికి స్పందించిన నితిన్ గడ్కరీ వంతెన నిర్మాణం, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి స్థలం, ఏర్పాట్లు పరిశీలించాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. ఈ విషయాన్ని నితిన్ గడ్కరీ లేఖ ద్వారా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామికి తెలిపారు. తమ వినతిపై వెంటనే స్పందించి వంతెన, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్న నితిన్ గడ్కరికీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## అసెంబ్లీ సమావేశాల్లో..
# మన ఎమ్మెల్యేల వాణి




**సూర్యప్రతినిధి, ఒంగోలు**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు తమ వాణిని వినిపించారు. కనిగిరి, పర్చూరు, మార్కాపురం ఎమ్మెల్యేలు ఉగ్ర నరసింహా రెడ్డి, ఏలూరి సాంబశివరావు, కందుల నారాయణరెడ్డిలు తమ నియోజకవర్గాల సమస్యలు, అభివృద్ధి అవసరాలను స్పష్టంగా ప్రస్తావించారు. ప్రజా ప్రతి నిధులు తమతమ ప్రాంతాల ప్రత్యేక అవసరాలను సభ దృష్టికి తీసుకువచ్చారు.

### వైసీపీ నేతలు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు: మంత్రి గొట్టిపాటి రవికుమార్



శాసనమండలిలో వాగ్వాదం చోటుచేసుకుంది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ వైసీపీ నాయకులపై ఘాటుగా విమర్శలు గుప్పించారు. సత్యదూరమైన ఆరోపణలతో సభను తప్పుదోవ పట్టిస్తున్నారని, వ్యక్తుల మధ్య జరిగే గొడవలను పార్టీకి అంటగట్టడం సరికాదనిన్నారు. వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి బెంగళూరులో ఉంటూ ఎవరైనా చనిపోతే వాటికి రాజకీయ రంగు పులుముతున్నారని మంత్రి విమర్శిం చారు. 'చావుల కోసం ఎదురుచూస్తూ, మిగతా 6లో




- నేడు పాకల బీచ్ ఫెస్టివల్‌కు శుభారంభం
- ఈరోజు, రేపు బీచ్‌లో పండుగ వాతావరణం
- తరలిరానున్న ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నేతలు
- అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు

# తీరంలో సంబరం


8 లో...

ప్రకాశం జిల్లాలోని పాకల బీచ్ నేటి నుంచి పండుగ వాతావరణంతో కళకళలాడనుంది. సముద్ర తీరాన సందడి, సంస్కృతి, వినోదాల కలయికగా రెండు రోజుల పాటు జరగనున్న పాకల బీచ్ ఫెస్టివల్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రంగురంగుల అలంకరణలతో తీరం సింగారించగా, జిల్లా ప్రజలు మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి కూడా భారీగా సందర్శకులు తరలి రానున్నారు. ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు హాజరుకానుండటంతో కార్యక్రమానికి మరింత ప్రాధాన్యం ఏర్పడింది. సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత నృత్య ప్రదర్శనలు, యువత కోసం ప్రత్యేక వినోద కార్యక్రమాలు సందర్శకులను అలరించనున్నాయి. స్థానిక కళాకారులకు వేదిక కల్పిస్తూ, తీర ప్రాంత పర్యాటకానికి కొత్త ఊపిరి నింపే ప్రయత్నంగా ఈ వేడుక నిలవనుంది. ఈ రెండు రోజుల పాటు పాకల తీరం సందడి సందడిగా మారి, సముద్ర అలల మధ్య సంబరాల జాతరలా రూపాంతరం చెందనుంది.

# పాకల 'బీచ్ ఫెస్టివల్'ను విజయవంతం చేయండి

### రాష్ట్ర చరిత్రలో నిలిచేలా నేడు, రేపు నిర్వహణ

### జిల్లా వ్యాప్తంగా ప్రజలు తరలిరావాలి

### మీడియాతో రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా పాకల బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ(సత్య) పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలులోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. సింగరాయకొండ మండలం పాకల వద్ద ఈనెల 14, 15 తేదీల్లో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి ప్రకాశం జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జాతీయ రహదారి నుండి 6 కిలోమీటర్ల దూరంలో వున్న పాకల బీచ్ వద్ద ఈనెల 14,15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామన్నారు. సముద్ర తీరాన అహ్లాదకర వాతావరణంలో రెండు రోజుల పాటు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని పిలుపునిచ్చారు. తీర ప్రాంతల అభివృద్ధిలో భాగంగా ప్రజలకు వినోదం, ఉల్లాసం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించబోయే బీచ్ ఫెస్టివల్‌లో వాటర్ స్పోర్ట్స్, సంస్కృతిక కార్యక్రమాలుతో పాటు అనేక వినోద కార్యక్రమాలు ఉంటాయన్నారు. బీచ్ అందాలను తిలకించేందుకు హెలికాప్టర్ రైడ్

మిగతా 6లో


8 లో...

### మహాశివరాత్రికి అధికారులు బాధ్యతతో పని చేయాలి: బాపట్ల కలెక్టర్

## కేంద్రమంత్రి జేపీ నడ్డాతో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ భేటీ

బాపట్ల మేజర్‌న్యూస్: న్యూఢిల్లీ కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ, రసాయనాలు ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా లోక్‌సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమె టు సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ శుక్రవారం భేటీ అయ్యారు. పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజారోగ్యానికి సంబంధించిన కీలక అంశాలపై, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి మౌలిక వసతులు కల్పించాలని ఆయనకు వినతిపత్రాలను అందజేశారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారాని, బాపట్ల పార్లమెంట్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



సూర్య
www.suryaa.com
ప్రకాశం మార్కాపురం బాపట్ల

# జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

బాల కార్మిక వ్యవస్థను జిల్లాలోని అధికారులు పూర్తిగా నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. బాల కార్మిక నిర్మూలన జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. బాల కార్మిక నిర్మూలన చట్టాలు పకడ్బందీగా అధికారులు అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లాలో బాల కార్మికులు ఉండరాదన్నారు. బాల కార్మికుల వ్యవస్థ పూర్తిగా నిర్మూలించడమే అధికారుల లక్ష్యం కావాలన్నారు. రెస్క్యూ బృందాలు నిరంతరం తనిఖీలు చేయాలన్నారు. 14 సంవత్సరాల లోపు బాలలంతా కచ్చితంగా పాఠశాలల్లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా హక్కు




చట్టం పక్కాగా అమలు చేయాలన్నారు. గడచిన రెండు నెలలలో రెస్క్యూ బృందాలు నిరంతరం తనిఖీలు చేయడం ద్వారా 15 మంది బాలలకు విముక్తి కల్పించామన్నారు. వారిచేత వెట్టి చాకిరి చేయించుకుంటున్న యజమానులకు జరిమానాలు విధించి, బాలల కుటుంబాలకు పరిహారం అందించామన్నారు. నమోదైన 15 కేసులలో బాలలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. పాఠశాలల వయసు ఉన్న వారిని పాఠశాలల్లో చేర్పించాలన్నారు. కళాశాలలో డ్రాప్ అవుట్స్ ఉంటే అలాంటి వారిని తిరిగి కళాశాలలో చేర్పించాలన్నారు. అర్హులైన వారందరికీ ఆయుష్మాన్ భారత్ కార్డులు జారీ చేయాలని ఆయన సూచించారు. బాలల హక్కులకు ఉల్లంఘన జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి డి ఆర్ ఓ లవన్న, కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, కమిటీలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కొడవలివారిపాలెంలో జాతీయ మహిళా దినోత్సవం

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం కొడవలివారిపాలెం జడ్పీ హైస్కూల్ వద్ద శుక్రవారం జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిం చారు. హెచ్ఎం ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధు రాలు సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హరిత ఇంధనం.. స్వచ్ఛమైన ఇంధనం సంరక్షణ సమత మహోత్సవం నిర్వహించారు. ఇంధనాన్ని సంరక్షించు.. పచ్చదనాన్ని పెంచు అంశంపై విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించి, అవగాహన కల్పించారు. అనంతరం ఇంధనాన్ని పరిరక్షించడం అనే అంశంలో విజేతలకు బహు మతులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హరేరామ సంకీర్తన అర్థ ఏకాహ కార్యక్రమం



కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని శ్రీ ప్రయా గ మాధవస్వామి దేవస్థానం నందు శుక్రవారం మాఘమాస బహుళ విజయ ఏకాదశి సందర్భ ంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున స్వామివారికి తులసీదళాలతో అర్చన కార్యక్రమం చేపట్టారు. అనంతరం భక్తులచే హరే రామ సంకీర్తన అర్థ ఏకాహ కార్య క్రమం గావించారు. ఆలయ అర్చక స్వామి వేదాంతం కిరణ్ కుమార్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.




## 108 ఉద్యోగుల వేతనాల పెంపుపై హర్షం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్ లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈ.యం.టి మరియు పైలెట్ లకు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం ఉద్యోగి జీతం పెంచటంపై ఇంకొల్లు మండలంలోని 108 ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగికి నెలకు 2000 రూపాయలను పెంచడం తో బాటు, 5సం“, 10సం“ సర్వీస్ పూర్తి చేసుకొన్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్గ్రేడేషన్ చేయాలని నిర్ణయించడం ఆనందంగా ఉందన్నారు. ఈ నెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 108 ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నార న్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో కరుణాకర్, కిరణ్ ఉన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనగాని ప్రజాదర్బార్

రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గశీ లో సమస్యల సత్వర పరిష్కార వేదికగా అనగాని ప్రజా దర్బార్ నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ప్రజల వద్ద నుంచి వినతి పత్రాలను స్వీకరించారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకొని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు మేరకు సంబంధిత అధికారులకు సమస్యను వివరించి ఎందుకంటే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధర్ రావు, మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యక్తిగత సహాయకులు ధర్మ తేజ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లపై అధికారుల సమీక్ష సమావేశం



పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు మండలం లోని శివాల యాల్లో మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లపై శుక్రవారం మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం పర్చూరు శివాలయం లో నిర్వహించారు . రానున్న మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పర్చూరు తహశీల్దార్ పాలపర్తి బ్రహ్మయ్య సూచించారు.సమావేశంలో పర్చూరు గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణాధికారి దామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మండలంలోని నాలుగు శివాలయాల వద్ద చేపట్టిన ప్రత్యేక ఏర్పాట్లను అధికారులకు వివరించారు. రాత్రి జాగరణ, ప్రత్యేక అభిషేకాలు, ప్రసాదాల పంపిణీ, క్యూలైన్ల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, టాయిలెట్లు, పారిశుధ్య పనులు భద్రతా చర్యలు, , వైద్య శిబిరాల ఏర్పాటు వంటి అంశాలను చర్చించారు., తాత్కాలిక లైటింగ్ ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అంశాలపై విద్యుత్ శాఖ డి. శ్రీనివాసులు వివరించారు. ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్, అన్ని శాఖల అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తనయుడు యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్ హాజరై ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.మొత్తం 43 అర్జీలు అందగా, వీటిలో 26 ఇంటి నిర్మాణాలు, స్థలాల కోసం, 13 పింఛన్ల కోసం, 4 ఇతర సమస్యలపై వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతువరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్, చీరాల మండల అధ్యక్షుడు గంజి పురుషోత్తం, పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి నాగేంద్రమణి, టీ నాగేశ్వరరావు, జనసేన నాయకుడు గూడూరు శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలియజేసిన 108 ఉద్యోగులు




మార్టూరు, మేజర్ న్యూస్: మార్టూరు 108 ఉద్యోగులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులకు ఇప్పటికే ఉన్న ఉద్యోగి జీతం అదనంగా నెలకు 2000 రూపాయలు పెంచడంతో పాటు 5 నుంచి10 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్రెటేషన్ చేయాలని నిర్ణయించడం ద్వారా వారికి మరింత ఆర్థిక వెసులుబాటు అందించారని హర్షం వ్యక్తం చేశారు. 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను ఈ.యం.టి మరియు పైలెట్లు హర్షిస్తున్నారు. కార్యక్రమంలో 108 మనోహర్ ఈ.ఎం.టీ కోటేశ్వరమ్మ, సురేష్, పైలట్ బి.రవికుమార్, పైలట్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాంజలిపై ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు లోని మండల విద్యాశాఖ కార్యాలయం లో అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయులకు విద్యాం జలి-2.0 గురించి ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమ ంలో మండల విద్యాశాఖ అధికారి యం సిహెచ్ వస్రామ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమాజంలోని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 కే.ప్రేమలత, శిక్షకులు బి.నంబుల్, రిసోర్స్ పర్సన్లు, సిఆర్పిలు పాల్గొన్నారు.



## సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ వేడుకలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుముగియడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ఫేర్‌వెల్ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. రిటైర్డ్ లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని రెవరెండ్ పిల్లి దేవదాసు ప్రార్థనతో ప్రారంభించారు. ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజు విద్యార్థులు విలువలు, క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. గడ్డం నారాయణరావు, డాక్టర్ గడ్డం పృథ్వి, సుహాసిని మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ గారపాటి మంజుల, సుమ, చినపాప, శివపార్వతి, డాక్టర్ జాస్మిన్ గోల్డ్, కృష్ణవేణి, రాధిక, వినీల, నీలిమ, వి. లక్ష్మయ్య, జార్జి విన్సెంట్ తదితరులు పాల్గొన్నారు.



## శివకోటేశ్వరరావుకు 20 వేలు సాయం

మార్టూరు, మేజర్‌న్యూస్ : మార్టూరు గ్రామంలో నివసిస్తున్న తుమ్మద పార్టీ శివకోటేశ్వరరావుకు మార్టూరు హెల్పింగ్ హ్యాండ్స్ 20 వేలు ఆర్థిక సహాయం అందించారు. శివకోటేశ్వరరావు డ్రైవర్ గా పని చేస్తూన్నాడు. ఈ నేపథ్యంలో అతనికి అకస్మితంగా శ్వాస కొశ వ్యాధితో బాధపడుతూ పూర్తిగా మంచానికి పరిమితమ య్యాడు. కుటుంబాన్ని పోషించలేని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితిని గమనించిన మార్టూరు హెల్పింగ్ హ్యాండ్స్ వారు ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమ ంలో హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు పటాన్ ఖాదర్ వలీ, ఉపాధ్యక్షులు కేబుల్ భాష, ధూళిపాళ్ల వేణు, జయరావ్, అనిల్, సకల ఆంజనేయులు, ఎస్.కె హబీబా, సాదిక్ భా షా, శిల్ప కోటేశ్వరరావు, ఎస్.కె టైలర్ పాల్గొన్నారు.

## విద్యుత్తులైనులు అత్యవసర మరమ్మతులు

రేపల్లె, మేజర్‌న్యూస్: 33కేవీ రేపల్లె ఫీడర్ నందు విద్యుత్ లైన్లు అత్యవసర మరమ్మత్తులు కారణంగా రేపల్లె పట్టణం, పెనుమూడి, పేటేరు, అరవపల్లి, నల్లూరు,నల్లూరిపాలెం,సింగుపాలెం, విశ్వేశ్వరం, చాట్రగడ్డ, కామరాజుగడ్డ, మోర్తోట,కారుమూరు, గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాసరి శ్యామ్ సుధాకర్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు



## ఆంజనేయస్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కొణిదెన గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం నుండి మహా శివరాత్రి వేడుకలు ఆరంభం అయ్యాయి. స్వామి వారి విగ్రహాన్ని సింధూర వర్ణ శోభితంగా, సర్వాంగ, సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా హరే రామ నామ సంకీర్తన ఏర్పాటు చేశారు. స్వామివారికి ప్రత్యేక అలంకారం, స్వామివారికిఅత్యంత ప్రీతిపాత్రమైన ఆకు పూజలు, అభిషేకాలు కొనసాగాయి. ఆలయ ధర్మకర్త ఉమామహేశ్వరరావు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శోభనాచార్యులు మాట్లాడుతూ స్వామి వారి పూజ కార్యక్రమాలతో సకల దోషాలు తొలగిపోయి శత్రుభయం మాయమైపోతుందన్నారు. కోరిన కోర్కెలు నెరవేర్చే దైవంగా ప్రసన్నాంజనేయుడిని భక్త జనులు కీర్తిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్తాబైన అమరలింగేశ్వర శివాలయం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగల్లు పాలేటి ఒడ్డున వెలసిన అమరలింగేశ్వర శివాలయము నందు మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని అందంగా అలంకరించారు. విద్యుత్ కాంతులతో ఆలయాన్ని అలంకరించారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని కమిటీ వారు తెలిపారు. మండలంలోని భక్తులందరూ ఆలయాన్ని సందర్శించి తమ కోరికలను మొక్కలను తీర్చుకోవాలని కమిటీ వారు అన్నారు. శివాలయంలో మహాశివరాత్రి రోజు ఉదయం రుద్రాభి అభిషేకము, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం పాట కచేరి కలదని ఆదిలింగేశ్వర దేవస్థానం కమిటీ వారు తెలిపారు.

## అభ్యాస వాతావరణాన్ని మెరుగుపరచాలి

బల్లికురవ, మేజర్‌న్యూస్: పాఠశాలల నాణ్యతను మెరుగుపరిచేందుకు రూపొందించబడిన విద్యాంజలి 2.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మారుతి అన్నారు. స్థానిక విద్యా వనరుల భవనంలో శుక్రవారం విద్యాంజలి 2.0 కార్యక్రమంపై మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సేవకులు, కమ్యూనిటీ, ప్రైవేట్ రంగాలను ప్రభుత్వ పాఠశాలలతో అను అనుసంధానించడం ద్వారా పాఠశాలలు అభివృద్ధి సాధిస్తాయన్నారు. రిసోర్స్ పర్సన్ రామాంజనేయులు మాట్లాడుతూ సబ్ కసాద్, సబ్ కా వికాస్, సబ్కా విశ్వాస్ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయన్నారు. ఈ కార్యక్రమ ద్వారా డిజిటల్ మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవటం లైబ్రరీ పుస్తకాలు పరికరాలు సమకూరుతాయన్నారు.



# క్విస్‌లో క్రిప్టోగ్రఫీ, నెట్‌వర్క్ సెక్యూరిటీ బూట్ క్యాంప్

### రెండు రోజుల పాటు ప్రత్యేక వర్క్‌షాప్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో క్రిప్టో గ్రఫీ, నెట్ వర్క్ సెక్యూరిటీ బూట్ క్యాంప్ ప్రారంభమైనట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి తెలియజేశారు. రెండు రోజుల పాటు ఈ బూట్ క్యాంప్ జరగనుంది. ఈ బూట్ క్యాంప్‌లో వివిధ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శిక్షణలో క్రిప్టోగ్రఫీకి సంబంధించిన ప్రాథమిక, ఉన్నత స్థాయి అంశాలను విద్యార్థులకు బోధిస్తారు. ముఖ్యంగా ఎన్‌క్రిప్షన్ పద్ధతులు, డిజిటల్ సంతకాలు, హాషింగ్ అల్గారిథమ్స్, నెట్‌వర్క్ సెక్యూరిటీ తదితర అంశాలను వివరించారు. ప్రాయోగిక శిక్షణ సెషన్ల ద్వారా విద్యార్థులు ఎన్‌క్రిప్షన్ టూల్స్, నెట్‌వర్క్ మానిటరింగ్ టెక్నాలజీ, వల్నరబులిటీ అసెస్‌మెంట్ పద్ధతులపై ప్రాక్టికల్‌గా తెలుసుకోనున్నారు. అకడమిక్ ఎడ్యుకేషన్, పరిశ్రమల అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తొలగించేందుకు ఇలాంటి వర్క్ షాప్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని ఐటీ డిపార్ట్మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ సెంథిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్మమహేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్లు పరిశీలించిన డిఎస్పీ



పొదిలి, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ నిర్మమహేశ్వరస్వామి ఆలయాన్ని కనిగిరి డిఎస్పి సాయిఈశ్వర్ యశ్వంత్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు డిఎస్పికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం, శివరాత్రి వేడుకలు మరియు రథోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రథోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నం దున, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. కార్యక్రమంలో సి.ఐ రాజేష్ కుమార్, ఎస్సై ఎస్. రాజేష్, పోలీస్ సిబ్బంది మరియు శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి వేరేపల్లి రాజగోపాల్‌రెడ్డి

### వైఎస్ షర్మిల సమక్షంలో పార్టీలో చేరిక



మద్రిపూడి, మేజర్‌న్యూస్: మద్రిపూడి మండలంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. అంకెపల్లి పంచాయతీ, గంజిపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు వేరేపల్లి రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఒంగోలులో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాజగోపాల్ రెడ్డికి షర్మిల కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మద్రిపూడి మండలంలోని గంజిపాలెం నుంచి రాజగోపాల్ రెడ్డి వంటి నాయకులు కాంగ్రెస్ వైపు రావడంతో స్థానికంగా పార్టీ కేడర్‌లో ఉత్సాహం నెలకొంది. వై.ఎస్. షర్మిల నాయకత్వంలో జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయి నాయకులను పార్టీలోకి చేర్చుకోవడం ద్వారా కాంగ్రెస్‌ను బలోపేతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాజగోపాల్‌రెడ్డి చేరికతో గంజిపాలెం,అంకెపల్లి పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి కొత్త జవసత్వాలు వస్తాయని ఆయన అనుచరులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లాస్థాయి కాంగ్రెస్ నాయకులు,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.2 లక్షలు భీమా చెక్కు అందజేత

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని పిడతలపూడి గ్రామంలో ఆర్థికఅక్షరాస్యత కేంద్రం ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనఇన్సూరెన్స్‌కి సంబంధించిన రూ. 2లక్షల చెక్‌ను ఏపీజీబీ బ్యాంకు, మద్దూలూరు బ్రాంచ్ మేనేజర్ సి. హెచ్.విజయరాజు చేతుల మీదుగా కొనికి నాగమణికి అందజేశారు. పిడతలపూడి గ్రామానికి చెందిన కొనికి శ్రీనివాసరావు అనారోగ్య కారణంగా మృతిచెందారు. ఆయన భార్య కొనికి నాగమణికి ఇన్సూరెన్స్ రెండు లక్షల చెక్కును అందజేశారు. గ్రామంలో చీమకుర్తి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు ఎ.చిన్నరాజా, ఎస్.అమృతరాజు ఆధ్వర్యంలో గ్రామంలోని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వద్ద అవగాహన సదస్సు నిర్వహించి సామాజిక భద్రత పథకాలైనటువంటి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమాయోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కల్పించారు. ఏపీజీబీ బ్రాం






సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులుకి, ప్రాజెక్టు మేనే జర్ వి. అశోక్ కుమార్, చీమకుర్తి ఆర్థిక అక్షరాస్యతా కేంద్రంకౌన్సిలర్స్ ఎ. చిన్నరాజా, ఎస్.అమృతరాజ్‌లకు కొనికి నాగమణి ధన్యవాదాలు తెలియజేశారు.

## నేడు దళిత సీఎం సంజీవయ్య జయంతి ఘనంగా నిర్వహించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 14న భారతదేశ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వాన్ని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కార్యదర్శి కాకుమాను రవిలు విజ్ఞప్తి చేశారు. నీతి నిజా యితీలకు నిలువుటద్దంగా సంజీవయ్య పాలన స్ఫూర్తి దాయకమైనదన్నారు.రేపు 14వతేదీ శనివారం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న దామోదరం సంజీవయ్య విగ్రహం వద్ద దామోదరం సంజీవయ్య 105వ జయంతి ఉత్సవాలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ వాదులు దళితులు అధిక సంఖ్యలో పాల్గొని దామోదరం సంజీవయ్య జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని మాలమహానాడు జిల్లాఅధ్యక్షులు దారా అంజయ్య, కార్యదర్శి కాకుమాను రవిలు ప్రకటనలో తెలిపారు.

## ఎస్సై రాజేష్‌కు శుభాకాంక్షల వెల్లువ



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజేష్‌ను శుక్రవారం స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జరిగిన ఈ భేటీలో ఎస్సైకు నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట అనిల్, ఎస్సై రాజేష్‌కు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన పవిత్ర డైరీ మరియు క్యాలెండర్‌ను అందజేసి, ఆయన పదవీ బాధ్యతలు విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సైని కలిసిన వారిలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, ప్రముఖ విద్యుత్ కాంట్రాక్టర్ తానికొండ వెంకటరావు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి, మాజీ వార్డు సభ్యులు మీగడ ఈశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాపులను, ఉప కులాలను బీసీల్లో చేర్చాలని కోరుతూ షర్మిలకు వినతి

చీమకుర్తి,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పి.సి.సి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను సంతనూతలపాడు నియోజకవర్గ కాపు జేఏసీ అధ్యక్షుడు పాలడుగు సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రం అందజేశారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపులు, కాపు ఉప కులాలకు చెందిన వారిని బీసీల్లోకి చేర్చాలని 2029 కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఈ అంశాన్ని పొందు పరచాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో కాపులను బీసీ లో చేర్చే అంశంపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: నిత్య విద్యార్థి, సాంకేతిక కాలజ్ఞానం సంకల్పంతో తెలుగుజాతి గర్వించదగ్గ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మన కళ్ళ ముందు ఆవిష్కృతమైన దృశ్యం అటువంటిదేనని భారతదేశాన్ని క్వాంటం కంప్యూటింగ్ ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకుపోతున్నారని ఆమె అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్



గొట్టిపాటి లక్ష్మీ దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమంలో సూపర్ సిక్స్, సూపర్ హిట్ పథకాల గురించి గొట్టిపాటి లక్ష్మీ వివరించారు. ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం పథకంతో 3 గ్యాస్ సిలిండ్లు ఉచితం, మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాలు, వేలాదిగా కానిస్టేబుల్ ఉద్యోగాలు, ఆటో డ్రైవర్ల సేవలో,మత్స్యకార సేవలో చేనేతలకు ఉచిత విద్యుత్ లాంటి అనేక పథకాలతో సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాలని డాక్టర్ లక్ష్మీ కోరారు. మండలం, గ్రామ, బూత్ లెవల్ నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి గా నిలుస్తూపార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సూచించారు.



## ప్రసన్నాంజనేయునికి 1.10 కోట్లతో బంగారు కిరీటం

అద్దంకి మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి కి 1.10 కోట్లతో బంగారు కిరీటం తయారు చేయించేందుకు చీరాలలోని కొత్తపేటకు చెందిన ముప్పవరపు సుధీర్ కుమార్, ప్రత్యూష దంపతులు 600 గ్రాముల బంగారు బిస్కెట్లను అందజేశారు. వీటితో బంగారు కిరీటను తయారు చేయించేందుకు మంగళగిరి కి చెందిన స్వర్ణకారుడు సుబ్బారావుకు శుక్రవారం ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు చైర్మన్ మురళి సుధాకర్ రావు సభ్యులు కలిసి అందజేశారు. ఇప్పటివరకు దేవస్థానం చరిత్రలో 1.10 కోట్ల విలువచేసే బంగారు కిరీటం అందజేయడం ఇదే ప్రథమం అని అన్నారు.



## మహాశివరాత్రికి ఏలూరికి ఆహ్వానం

చిన్నగంజాం, మేజర్ న్యూస్: ఈనెల 15న మహాశివరాత్రి సందర్భంగా చిన్నగంజాం మండలం కొత్తపాలెంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయం వద్ద నిర్వహించే తిరునాళ్లకు పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు ను బాల కోటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు గురువారం తాడేపల్లి లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధిపై ఆలయకమిటీ సభ్యులతో చర్చించారు. ఎమ్మెల్యేను కలిసి, ఆహ్వానించినవారిలో దేవాలయ చైర్మన్ కుక్కల రామకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆట్ల రమణారెడ్డి, సెక్రెటరీ ఆట్ల రాంబాబు, నల్లమోపు రామిరెడ్డి ఉన్నారు.

## శ్రీశైలం బ్రహ్మోత్సవాల్లో మంత్రి ఆనంతో దేవకి

కనిగిరి ,మేజర్ న్యూస్ :మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబికా సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వం తరఫున గురువారం స్వామివారికి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ ఈవో శ్రీనివాసరావు, చైర్మన్ రమేష్ నాయుడు తో కలిసి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ దేవకి వెంకటేశ్వర్లు, సహచర మెంబర్లు పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు మంత్రి ఆనంకు స్వామివారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రం, వేద



ఆశీర్వచనం అందజేశారు. అంతకుముందు ఆలయ మర్యాదలతో మంత్రి ఆనం కు ఘన స్వాగతం పలికారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకోమని ఆలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు, అధికారులు పాల్గొన్నారు.



## మన సాంప్రదాయ వృత్తులను వారికి ప్రోత్సాహకాలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిపాలెం రోడ్డు ప్రాంతంలో జీవనాధారం కోసం కొయ్యలతో వివిధ రకాల వస్తువులు తయారు చేసి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న 16 కుటుంబాలను శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడి ఉన్న కుటుంబ సభ్యులు తో కలెక్టర్ స్నేహపూర్వకంగా వారి తో మాట్లాడుతూ మీకు చెక్క కొయ్యలు ఎక్కడ నుండి తెచ్చుకుంటారు. ఎలాంటి వస్తువులు తయ్యారీ చేస్తారు. చెక్కలతో వివిధ రకాల తయారు చేసిన వస్తువులు పరిశీలించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్కతో, మంచాలు,బల్లలు, కుర్చీలు, పిల్లల ఆట వస్తు వులు, అలంకరణ వస్తువులు, వంటింటి ఉపయోగ సాధనాలు వంటి పలు రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు కలెక్టర్‌కు తెపారు. ఇలాంటి సంప్రదాయ వృత్తులు కొనసాగిస్తున్న కుటుంబాలకు అవసరమైన ప్రభుత్వ పథకాలు, రుణ సౌకర్యాలు, మార్కెటింగ్ సహాయం అందించేందుకు సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## 'అసైన్డ్ భూముల రక్షణలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి'

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో సుమారు 175 ఎకరాల అసైన్డ్ భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకుని విక్రయించారు. దీనిపై గతంలోనే స్పందన (గ్రీవెన్స్ )కార్యక్రమంలోనూ, రెవెన్యూ సదస్సుల్లోనూ ఫిర్యాదు చేశామని ఎమ్మెల్యే,ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అసెంబ్లీలో కనిగిరి భూ సమస్యలు గురించి మాట్లాడారు.కానీ, అక్కడి



అధికారులు సిబ్బంది లేరు, ఎంక్వైరీకి సమయం పడుతుంది అంటూ కాలయాపన చేస్తున్నారు. వెనుకబడిన ప్రాంతం కాబట్టి ఇక్కడికి రావడానికి అధికారులు ఆసక్తి చూపకపోవడం, ఉన్న తక్కువ మంది సిబ్బందితో పనులు జరగకపోవడం బాధాకరం.ప్రభుత్వం వెంటనే స్పందించి కనిగిరి రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అన్యాక్రాంతమైన పేదల భూములను కాపాడాలని విన్నవించారు.

## బాలల సంపూర్ణ ఆరోగ్యరక్ష వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

జిల్లాలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండేలా వైద్య అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బాలల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా రూపొందించిన "బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష" వాహనాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండేలా వైద్య అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.బాలల ఆరోగ్యం రాష్ట్ర భవిష్యత్తుకు పునాదని తెలిపారు. గ్రామీణ, దూర ప్రాంతాల్లోని చిన్నారులకు రక్తహీనత, పోషకాహార లోపం, కంటి, దంత సంబంధిత సమస్యలను గుర్తించడం, అవసరమైన మందులు,



సలహాలు అందించడం సమయానుకూల వైద్య సేవలు అందించేందుకు ఈ ఆరోగ్య రక్ష వాహనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రత్యేక వైద్య సిబ్బంది, నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు ఈ వాహనంతో కలిసి సేవలు అందిస్తారని, బాలల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ వైద్య అధికారులు తదితరులు ఉన్నారు.

## మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపై అవగాహన కల్పిస్తూ సార్డ్ సంస్థ రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ శుక్రవారం విడుదల చేశారు. సంఘటిత, అసంఘటిత రంగాలలో పని చేసే మహిళలకు భద్రత కల్పించడం చాలా ముఖ్యమని కలెక్టర్ చెప్పారు. పదిమంది లేదా అంతకుమించి ఉద్యోగులు లేదా కార్మికులు పనిచేస్తుంటే ఆ ప్రాంతంలో అంతర్గత కమిటీలను నియమించాలన్నారు. మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిష్కార మార్గంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 2013లో రూపొందించిన ఈ చట్టాన్ని పక్కాగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. జిల్లాలోని రొయ్యల ఫ్యాక్టరీలు, ఇతర పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, ఇతర




సంస్థలలో చట్టం పక్కాగా అమలు చేయాలన్నారు. ఎక్కడైనా మహిళలపై లైంగిక వేధింపులు వంటి ఏదైనా సంఘటనలు జరిగితే రాతపూర్వక ఫిర్యాదులు స్వీకరించాలన్నారు. 90 రోజుల్లో విచారణ పూర్తి చేసి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, మత్స్యశాఖ డిడి గాలి దేముడు, ఐసిడిఎస్ డిసిపిఒ పురుషోత్తం, సార్డ్ సంస్థ జిల్లా మేనేజర్ సుజిని, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి జేపీ నడ్డాతో ఎంపీ తెన్నేటి

బాపట్ల మేజర్‌న్యూస్: న్యూఢిల్లీ కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ, రసాయనాలు ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా లోక్ సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజారోగ్యానికి సంబంధించిన కీలక అంశాలపై,



బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి మౌలిక వసతులు కల్పించాలని ఆయనకు వినతి పత్రాలను అందజేశారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని, బాపట్ల పార్లమెంట్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠిని కలిసిన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల విచ్చేసిన గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ



త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.

## ఎస్సి, ఎస్టిలకు పూర్తి ఉచితం సోలార్: ఈఈ శ్రీనివాసులు


ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ అందిస్తున్న సూర్య ఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సి, ఎస్టిలకు ఉచితంగా అంద చేస్తున్నట్లు దరిశి విద్యుత్ శాఖ ఈఈ పాలగిరి శ్రీనివాసులు అన్నారు. ముండ్లమూరు సబ్ స్టేషన్ నందు శుక్రవారం సిబ్బందితో ఆయన సమావేశం అయ్యారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలను సిబ్బంది అందించాలని ఆయన కోరారు వినియోగదారులకు ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించాల్సింది బాధ్యత సిబ్బంది దేనని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజలకు అందు



బాటులో ఉండి మెరుగైన విద్యుత్ సేవా అందించాలని ఆయన కోరారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిశీలించారు. ఏఈ అంకబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# తూర్పుకొప్పెరపాడులో రూ.4.5 కోట్లతో సబ్‌స్టేషన్ పనులకు శ్రీకారం

### మంత్రి గొట్టిపాటి కృషితో సాకారం



పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవ మరియు సహకారంతో, మండల పరిధిలోని తూర్పు కొప్పెరపాడులో విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి అడుగు పడింది. సుమారు 4.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఘనంగా శంఖుస్థాపన నిర్వహించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా చేపట్టిన 200 సబ్‌స్టేషన్ల నిర్మాణంలో భాగంగా ఈ ప్రాజెక్టును మంజూరు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఎనికపాటి శ్రీనివాస రావు, ఎనికపాటి అశోక్, పెంట్యాల సుబ్బారావు, సొసైటీ అధ్యక్షులు ఆంజనేయులు, పూనాటి సింగరు పలువురు నేతలు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మండల నాయకులు మాట్లాడుతూ "మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ ప్రాంత రైతులు, గృహ వినియోగదారుల దశాబ్దాల కలను నిజం చేస్తున్నారని. ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే లో-వోల్టేజీ సమస్యలు తొలగి, రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ ఈఈ నల్లూరి మస్తాన్ రావు, ఏడీ దామోదరం, ఏఈ ఆంజనేయులు మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు అత్యున్నత ప్రమాణాలతో, యుద్ధ ప్రాతిపదికన ఈ సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి రవికుమార్ వ్యక్తిగత కార్యదర్శి కుక్క పల్లి శ్రీనివాసరావు, మండల నాయకులు రావూరి రమేష్ , కుక్కపల్లి కొండలు, బో రెడ్డి ఓబుల్ రెడ్డి, గుర్రం శేఖరు, కరి వెంకట సుబ్బారావు, బాలిన రామ సుబ్బారావు, వలి, పిచ్చి రెడ్డి, బాచిన సురేష్, గొట్టిపాటి కాజా స్వామి, అమర్తలూరి చిన్న, చిన్న ఆదిరెడ్డి, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి పటిష్ట పోలీస్ బందోబస్తు

### భక్తులకు అసౌకర్యం కలగకుండా భద్రత చర్యలు చేపట్టాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు పోలీసు అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ :
మహాశివరాత్రి సందర్భంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని శివాలయాలు, ఇతర దేవాలయాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశించారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో ఎస్పీ శుక్ర వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భద్రత, ట్రాఫిక్, పలు అంశాలపై సమీక్షించి పలు సూచనలు తెలియచేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రధాన శివాలయాలు ప్రాంతాల్లో జరిగే జాతరలు, ప్రత్యేక పూజలు, రాత్రి జాతర కార్యక్రమాలు వంటి వాటిని గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఆలయాల వద్ద అదనపు సిబ్బందిని మోహరించాలని, మహిళా భక్తుల భద్రత దృష్ట్యా మహిళా పోలీసులను నియమించాలని ఆదేశించారు. భక్తులు క్యూలైన్‌లో సజావుగా దర్శనం చేసుకోవటానికి బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, తోపులాటలు, గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో ఎక్కువగా జరిగే కార్యక్రమాల సందర్భంలో ప్రత్యేక గస్తీ బృందాలను నియమించాలని, సీసీటీవీ, డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షించాలని సూచించారు. దర్శనా నికి వచ్చే వారు భక్తులు పోలీసుల సూచనలు పాటించాలని, చిన్నపిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, విలువైన నగలు, మొబైల్ ఫోన్లు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు.

మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ప్రశాంత వాతావరణంలో భగవంతుని దర్శించుకునేలా జిల్లా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో పొదిలి, త్రిపురాంతకం, భైరవ కోన, మడనూరు, మొదలైన ప్రాంతలోన్ని ప్రముఖ దేవాలయాలు వద్ద శివరాత్రిఉత్సవాల, రథోత్సవాలు జరుగుతున్నాయని, పండుగ ఉత్సవాలు, ఊరేగింపులు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎక్కువ సిబ్బందితో పటిష్టమైన భద్రతాచర్యలు తీసుకున్నామని, దోర్నాల టు శ్రీశైలం ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ క్రమబద్దీకరణపై ప్రత్యేకదృష్టి పెట్టామని, పూర్తి స్థాయి బందోబస్తుతో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకు న్నామని ఎస్పీ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఏమైనా ఉంటే స్థానిక పోలీసు వారికి గాని లేదా 112/100 నంబర్లకు గాని తెలియ పరచాలని ఎస్పీ ప్రజలను కోరారు.



## వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతిని కలిసిన కదిరి పార్థసారధి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ శారదా జయలక్ష్మిదేవిని మండలంలోని కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రెటరీడకరస్పాండెంట్ కదిరి పార్థసారధి ప్రైవేటు వ్యవసాయ కళాశాలల యాజమాన్యం బృందంతో మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం గుంటూరు లాంలో కార్యాలయంలో కలిసి ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కదిరిబాబురావు వ్యవసాయ కళాశాల విద్యాసంబంధ అవగాహన ఒప్పందం పునరుద్ధరణ చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రైవేటు వ్యవసాయ కళాశాలల అభివృద్ధికి సహకరించాలని ఉపకులపతిని పార్థసారధి కోరారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి డాక్టర్ శారదా జయలక్ష్మిదేవి, రిజిస్ట్రార్ డాక్టర్ యం.వి.రమణ, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, కదిరి పార్థసారధి, ప్రైవేటు వ్యవసాయ కళాశాలల యాజమాన్యాలు, యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

## సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన 108 సిబ్బంది



సంతమాగులూరు మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సంతమాగులూరు 108 సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు 108 లో పనిచేస్తున్న ఈఎంటి లకు పైలట్లకు నెలకు 2000 రూపాయలు జీతం పెంచినందుకు సంతమాగులూరు ఈఎంటి ఖాదర్ మస్తాన్ ఇతర సిబ్బంది ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు జీతం పెంపుదలకు సహకరించిన భవ్య హెల్త్ సర్వీసెస్ వారికి జిల్లా మేనేజర్ బాలకృష్ణకు ఈ సందర్భంగా వారు అభినందనలు తెలియజేశారు ఈఎంటీలు చెన్నయ్య ఖాదర్ మస్తాన్ పైలట్లు అశోకు శ్రీకాంత్ నాగరాజులు పాల్గొన్నారు.



## పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాలి

### ఒఎంసి సిబ్బందికి కమిషనర్ వెంకటేశ్వరరావు ఆదేశం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరపాలక సంస్థకు రావాల్సిన ఆస్థిపన్ను, నీటి పన్నుల వసూళ్లకు సిబ్బంది అంతా ప్రత్యేక దృష్టి పెట్టి పని చేయాలని కమిషనర్ కె వెంకటేశ్వరరావు ఆదేశించారు.పన్నుల వసూళ్లపై రెవిన్యూ, ఇంజినీరింగ్, సచివాలయ సిబ్బందితో కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం మార్చితో ముగుస్తున్నందున సిబ్బంది ప్రతి ఒక్కరూ పన్నుల వసూళ్లమీదనే దృష్టి పెట్టి పని చేయాలన్నారు. నీటి పన్ను బకాయిలు పెద్ద మొత్తంలో కార్పొరేషన్‌కు రావాల్సి ఉన్నందున ఇంజినీరింగ్ విభాగం, సచివాలయ సిబ్బంది సమన్వయంతో వసూళ్లు చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి పన్నులు కట్టాల్సిన వారితో నేరుగా సిబ్బంది మాట్లాడాలని సూచించారు. దీర్ఘకాలికంగా నీటి పన్ను కట్టాల్సిన వారి కులాయి కనెక్షన్లు కట్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో కార్పొరేషన్ ఇంజినీర్ ఏసయ్య, రెవిన్యూ అధికారి బాస్కర్ బాబు, ట్యాప్ ఇన్స్‌పెక్టర్ నరసింహారావు, అసిస్టెంట్ ఇంజినీర్లు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లు, పిట్టర్‌లు, సచివాలయ అమినిటిస్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ప్రకృతి సోయగాల అందాలకోన 'భైరవకోన'

### మహాశివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రకృతి అందాలను సంతరించుకుని రెండు ఎత్తయిన కొండల మధ్య నుండి ప్రవహించే జలపాతం ఒకేరాతిలో 8శివాలయాల కళానైపుణ్యం కలిగి భక్తులకు పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవ కోనలో మహాశివరాత్రి పండుగకు దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ ముప్పాళ్ల శ్యామసుందరరాజు, దేవస్థానం ఈఓ డి.వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భైరవకోన ఆరవ శతాబ్దానికి చెందినట్లు ఇక్కడ త్రిముఖ దుర్గభర్గు లేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వర స్వామి, శశి, కాశీవిశ్వేశ్వర, రామేశ్వర, శ్రీశైల మల్లికార్జున, పక్షమాత, అష్టకాల ప్రచండ భైరవ లింగాలు ప్రతిలింగానికి ఇరువైపులా ద్వార పాలకులు అదేవిధంగా బ్రహ్మ,విష్ణుమూర్తి, మహేశ్వరుల దేవతామూర్తులను శిల్పకళ ఉట్టిపడేలా ఒకేరాతి మీద చెక్కడం విశేషం.భైరవకోన జల పాతంలో స్నానమాచరిస్తే పుణ్యఫలం అని భక్తులు పర్యాటకుల విశ్వాసం. భైరవకోనలో కాకులు సంచరించక పోవడం వింత పరిణామం. భైరవకోన మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి సుమారు 26కిలోమీటర్లు ఉండగా మహాశివరాత్రి, కార్తీకపౌర్ణమి పర్వదినాల్లో నెల్లూరుజిల్లా ఉదయగిరి, సీతారామపురం అదేవిధంగా కనిగిరి, పామూరు, సిఎస్ పురం నుండి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నది. కార్తీక మాసంలో నిత్యం కార్తీక దీపాలు వెలిగించడం మహాశివరాత్రి, కార్తీక పౌర్ణమి పర్వదినాల్లో వేలాదిమంది భక్తులు పర్యాటకులు భైరవకోన తరలివచ్చి పూజలు చేయడం విశేషం. భైరవకోనలో గురుసదన్ ట్రస్టు,ఎకోటూరిజం, అటవీశాఖ అతిధి గృహాలు ఉన్నట్లు ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమం అదేవిధంగా మహాశివరాత్రి రోజున వివిధ సామాజికవర్గాలు భక్తులకు భోజన వితరణ చేయడం విశేషం.మహాశివరాత్రిని పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నివసతులు కల్పిస్తున్నట్లు దేవస్థానం ఇఓ డి.వంశీకృష్ణారెడ్డి, ట్రస్టుబోర్డు చైర్మన్ ముప్పాళ్ల శ్యామసుందరరాజు తెలిపారు.

## అనధికారిక లే అవుట్‌లో హద్దురాళ్లు తొలగింపు



ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్:
స్థానిక పేర్నమిట్టలోని సర్వే నెంబర్ 569లో అనధికారికంగా ఏర్పాటు చేసిన లే అవుట్‌లోని హద్దురాళ్లను కార్పొరేషన్ ప్రణాళికా విభాగం సిబ్బంది శుక్రవారం తొలగించారు. అనధికారికంగా ఏర్పాటు చేసిన లే అవుట్‌లను ప్రభుత్వం ప్రవేశపెట్టిన లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీంలో క్రబద్దీకరించుకోవాలని అధికారులు సూచించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి అసిస్టెంట్ సిటి ప్లానర్ కె బాబురావు, టౌన్‌ప్లానింగ్ సూపర్ వైజర్ షేక్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

కనిగిరి, మేజర్‌న్యూస్: భారత కోకిల సరోజిని నాయుడు జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష అభియాన్ సౌజన్యంతో కెఎస్ఎం ఎడ్యుకేషన్ సొసైటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్‌గఫార్ మాట్లాడారు. కనిగిరి ఎం.ఈ.ఓ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి అమ్మాయి చదువుకొని ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగేందుకు కుటుంబం, సమాజం పూర్తి మద్దతు ఇవ్వాలి అని అన్నారు. ఈ సంధర్భంగా పాఠశాలల్లో విశిష్ట సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను, పాఠశాల శానిటేరీ వర్కర్స్ ను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పిసిపల్లి ఎంఈఒ శ్రీనివాసచారి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, ప్రధానోపాధ్యాయులు పల్లా కోటి రత్నం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంపుణ్య క్షేత్రంలో పాగాలంకరణకు వ్యాఖ్యాతగా పొన్నూరుకి ఆహ్వానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీశైలం పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే పాగాలంకరణ మహోత్సవానికి తనకు వ్యాఖ్యాతగా ఆహ్వానం అందిందని ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు తెలిపారు. శివరాత్రి సందర్భంగా ఏశైవ క్షేత్రంలో జరగని విధంగా పాగాలంకరణ మహోత్సవం శ్రీశైలం పుణ్యక్షేత్రంలో మాత్రమే జరుగుతుందని అన్నారు. 15వ తేది శివరాత్రి రోజు అర్ధరాత్రి 12 గంటల సమయంలో పాగాలంకరణ మహోత్సవం జరుగుతుందని అన్నారు. వరుసగా నాల్గవసారి తనకు పాగాలంకరణ మహోత్సవానికి వ్యాఖ్యాతగా అవకాశం కల్పించిన శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావుకి, పాలకమండలి ఛైర్మెన్ పోతుగుంట రమేష్ నాయుడుకి తన కృతజ్ఞతలు తెలిపారు.

## మేలు జాతి లేగ దూడల ప్రదర్శన



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండలంలో మేలు జాతి లేగ దూడల ప్రదర్శన నిర్వహించటం శుభపరిణామమణి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎన్ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఈతముక్కల గ్రామంలో పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా మేలు జాతి లేగ దూడలు ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశు వైద్యాధికారిని సిహెచ్ అమూల్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎన్ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిని సిహెచ్ అమూల్య సంచార పశు వైద్య సేవ వాహనం అధికారి ఆర్ కృష్ణ సాయి డాక్టర్ భావన పశు వైద్య సహాయకులు పి జయలక్ష్మి వై వెంకట్రావు కే సురేంద్ర లక్ష్మయ్య డివి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చిలకపాడు విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులు కారణంగా ఈనెల 14న శనివారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్టు మండల విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ టి.సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా మండలంలోని మద్దులూరు, వేములపాడు, గొర్ల మెట్ట, చిలకపాడు, గంగవరం, గుమ్మలంపాడు, ఎనికపాడు, బొడ్డువారి పాలెం, తక్కెళ్ళపాడు గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్టు మండలవిద్యుత్‌శాఖ అసిస్టెంట్‌ఇంజనీర్ టి.సంతోష్ తెలిపారు.

**చీమకుర్తిలో...**

చీమకుర్తి, మేజరన్యూస్: మండల పరిధిలోని ఆర్. ఎల్.పురం విద్యుత్ సబ్ స్టేషన్ లో గల 11ఎజ పెరల్ లైన్ నందు నూతన విద్యుత్ లైన్ వేయుచున్నారు కనుక 11కెవి పెరల్ ఫీడర్ లో ఉన్న అనగా ఆర్. ఎల్.పురం పరిశ్రమల వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయం 11.00నుండి సాయంత్రం 17.00 గంటల వరకు అంతరాయం కలుగుచున్నది. కనుక విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ, చీమకుర్తి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.మోహనరావు తెలిపారు.

# రెండ్రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతాం

**రాజుపాలెం గ్రామస్తులతో ఆర్డీవో, డిఎస్పీ**

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : రాజుపాలెం గ్రామంలో తలెత్తిన కుల బహిష్కరణ సమస్యను రెండు మూడు రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందని, అప్పటి వరకు అందరూ ప్రశాంతంగా ఉండాలని ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీను గ్రామస్తులు కలవాలని చర్చించుకున్నారు. విషయం తెలుసుకున్న మండల అధికారులు జిల్లా అధికారులకు సమాచారం అందించారు. దీంతో శుక్రవారం మధ్యాహ్నం రాజుపాలెం గ్రామాన్ని సందర్శించి అన్ని సామాజిక వర్గాల పెద్దలు అభిప్రాయాలను తెలుసుకున్నారు. మొదట గ్రామ



చావడిలో గౌడ, ఎస్సీ సామాజికవర్గాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, వాస్తవ విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ జిల్లాలో 14, 15 తేదీలు పాకల బీచ్ ఫెస్టివల్ జరుగుతున్నదని, దీనితో పాటు ఆది వారం శివరాత్రి కావడంతో తిరునాళ్లకు పోలీసులు బందోబస్తు విధులలో ఉన్నారని, రెండ్రోజుల తర్వాత గ్రామ సమస్యకు మరొకసారి గ్రామస్తులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ గ్రామంలో తలెత్తిన సమస్య సానుకూలంగా పరిష్కరిస్తామని ఈ విషయాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. మా పరిధిలో సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తున్నామని, కుదరని పక్షంలో కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాయబ్ రసూల్ కొత్తపట్నం ఎస్ఐ వి. సుధాకర్, ఆర్ఐ, వీఆర్వోలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో మన ఎమ్మెల్యేల వాణి

**మొదటి పేజీ తరువాయి** బూటకపు పరామర్శల పేరుతో శవ రాజకీయాలు చేస్తున్నారు’ అని మండిపడ్డారు. రోడ్లపై కత్తులు పట్టుకుని ప్రజలను రెచ్చగొట్టే సంస్కృతి తమ పార్టీది కాదని స్పష్టం చేశారు. అలాంటి ఘటనలు ఎక్కడ జరిగినా అవి వ్యక్తిగత ఘర్షణలే కాని, వాటిని పార్టీ సిద్ధాంతంగా చిత్రీకరించడం తగదన్నారు. పల్నాడు, అద్దంకి వంటి ప్రాంతాల్లో జరిగిన ఘటనలను తమ పార్టీకి ముడిపెట్టడం సరికాదని పేర్కొన్నారు. “మా ముఖ్యమంత్రి నాయకత్వంలో అలాంటి సంస్కృతి ఎప్పుడూ ఉండదు. నిరాధార ఆరోపణలను వెంటనే ఉపసంహరించుకోవాలి” అని మంత్రి డిమాండ్ చేశారు.

**కనిగిరిలో 175 ఎకరాల అసైన్డ్ భూముల ఆక్రమణ: ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**

కనిగిరి నియోజకవర్గంలో సుమారు 175 ఎకరాల అసైన్డ్ భూములు అక్రమంగా ఆక్రమించుకున్న అంశాన్ని కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు. కొందరు ప్రైవేటు వ్యక్తులు పేదలకు కేటాయించిన అసైన్డ్ భూములను ఆక్రమించి అమ్మకాలు జరుపుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయాన్ని గతంలో స్పందన (గ్రీవెన్స్) కార్యక్రమాల్లో, రెవెన్యూ సదస్సుల్లో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది లేరు, విచారణకు సమయం పడుతుంది.. అంటూ స్థానిక అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కనిగిరి వెనుకబడిన ప్రాంతం కావడంతో అధికారులు ఇక్కడికి రావడంలో ఆసక్తి చూపకపోవడం, ఉన్న తక్కువ సిబ్బందితో పనులు ముందుకు సాగకపోవడం బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కనిగిరి రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అన్యాక్రాంతమైన పేదల భూములను రక్షించేందుకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయాలని డా. ఉగ్రనరసింహారెడ్డి కోరారు.

**అర్జీల్లో 10 శాతం కూడా పరిష్కారం కాలేదు: ఎమ్మెల్యే ఏలూరి**

రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అర్జీల పరిష్కారంలో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి సామబశివరావు పేర్కొన్నారు. సమస్య పరిష్కారమైందని రికార్డుల్లో చూపిస్తున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఎమ్మెల్యే విమర్శించారు. అర్జీదారుడితో మాట్లాడకుండా, కేవలం ఒక సమాధానం ఇచ్చి ఫైల్ మూసివేయడం ద్వారా సమస్యను పరిష్కరించినట్టుగా చూపిస్తున్నారని పేర్కొన్నారు. పర్చూరు నియోజకవర్గంలోని నాలుగు గ్రామాల్లో సుమారు 5,000 మంది రైతులు ఈనామ్ సెటిల్‌మెంట్ భూముల సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. అరెకరం, పావు ఎకరం, 10 సెంట్లు, 20సెంట్లు వంటి చిన్నచిన్న భూములపై హక్కులు ఉన్న రైతులు గత రెండు సంవత్సరాలుగా పరిష్కారం కోసం తిరుగుతున్నా, స్పష్టమైన పురోగతి కనిపించలేదని పేర్కొన్నారు. రెవెన్యూ మంత్రిని 50సార్లు ఆదికారులతో మాట్లాడినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పర్చూరు నియోజకవర్గంలో 839 రెవెన్యూ సమస్యలు పరిష్కరించామని అధికారులు నివేదికలో పేర్కొన్నప్పటికీ, వాస్తవానికి 10 శాతం కూడా పరిష్కారం కాలేదని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. కేవలం గణాంకాల పరంగా మాత్రమే పరిష్కారం చూపించి, ప్రజలకు ప్రయోజనం కలగలేదని అన్నారు.

**రీసర్వేలో గందరగోళం: ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అసెంబ్లీలో రీ-సర్వే ప్రక్రియలో చోటుచేసుకుంటున్న లోపాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కష్టపడి పనిచేస్తున్నప్పటికీ, కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తోందని సభ దృష్టికి తీసుకొచ్చారు. రీ-సర్వేల పేరుతో గ్రామాలలో జాయింట్ ఎల్పీఎంలు జారీ చేస్తున్నారని, ఒకే సర్వే నంబర్‌లో పాస్‌పుస్తకంలో 10 ఎకరాలు నమోదు చేసి, వాస్తవానికి రైతుకు ఒక్క ఎకరమే ఉన్నప్పటికీ 10ఎకరాలుగా చూపుతున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఒకే పట్టా ఉండగా రికార్డుల్లో తేడాలు రావడం వల్ల భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఈ అంశాన్ని సరిచేయాలని ఇప్పటికే మంత్రి, జేసీ, ఆర్డీఓ, ఎంఆర్ఓ వంటి అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినప్పటికీ, మార్కాపురం జిల్లాలో ఇప్పటికీ సమస్య పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఈ సమస్యను పరిష్కరిస్తే మా ప్రాంతంలో రెవెన్యూ సమస్యలు తీరుతాయి. రైతులకు న్యాయం జరుగుతుందని కందుల నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి పథకానికి కేంద్రం తూట్లు:వైఎస్ షర్మిల

తర్లుపాడు, మేజర్‌న్యూస్: ‘దేశంలో రాజధానిలేని ఏకైక రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ మాత్రమే. గత ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశాయి తప్పఅభివృద్ధిని విస్మరించాయి’ అని ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీపథకాన్ని నిర్వీర్యంచేస్తున్నారని ఆరోపిస్తూ ఆమెచేపట్టిన, ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర’ శుక్రవారం తర్లుపాడు మండలంతుమ్మలచెరువు గ్రామానికి చేరుకుంది. రాష్ట్ర ప్రయోజనాలను బీజేపీకి తాకట్టుపెట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన ‘రచ్చబండ’లో షర్మిల మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గిస్తుంటే, గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కానీ, ప్రస్తుత సీఎం చంద్రబాబు కానీ ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. ‘కేంద్రం రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా కేవలం అప్పులు మాత్రమే ఇస్తోంది. ఆ అప్పుల భారాన్ని ప్రజలపై మోపుతూ బాబు, జగన్, ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాయి” అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధిహామీ పథకానికి



గ్రహణం. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన చట్టబద్ధమైన హక్కు ఉపాధి హామీ పథకం అని, తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈ పథకం ద్వారా కూలీల కడుపు నింపారని ఆమె గుర్తు చేశారు. కానీ నేడు కేంద్రం తెస్తున్న కొత్త నిబంధనలు ఈ పథకాన్ని ఖూనీచేయడానికేనని విమర్శించారు. పని దినాలను తగ్గించడం, నిధుల కోత విధించడం ద్వారా పేదల పొట్ట కొడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రాల మీద 40శాతం భారం వేయడం అంటే పథకాన్ని ఎత్తేయడమేనని హెచ్చరించారు. పోరాటం ఆపబోం కూలీల హక్కులను రక్షించుకునే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆపదని షర్మిల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, భారీ సంఖ్యలోఉపాధికూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ‘బీచ్ ఫెస్టివల్’ను విజయవంతం చేయండి

**మొదటి పేజీ తరువాయి** కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలంతా ఈ వేడుకల్లో పాల్గొని బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమం ఫ్రైడ్ మీడియా ఈవెంట్స్ ద్వారా చేపడుతున్నామన్నారు. మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లుచేపడుతున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధనరాజు నేతృత్వంలో 500 మంది సిబ్బందితో రక్షణ కల్పించే విధంగా ఏర్పాట్లు చేశారన్నారు. కలెక్టర్ పి. రాజాబాబు బీచ్ ఫెస్టివల్ విజయవంతనికి ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. జిల్లాఇన్చార్జి మంత్రులు, జిల్లా మంత్రులు స్థానిక ప్రజాప్రతినిధులు నియోజకవర్గ ఇన్చార్జిలు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. బీచ్ ఫెస్టివల్‌కు వచ్చే సందర్శకులకు పార్కింగ్ ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసు కుంటామన్నారు. ప్రజలు కూడా పాల్గొని విజయవంతం చేయాలని దామచర్ల సత్య కోరారు.

# ఈ-శ్రమ పోర్టల్‌లో కార్మికుల పేర్లు నమోదు చేయాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి బాపట్ల**

అసంఘటిత రంగ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఇ-శ్రమ పోర్టల్ అమలు తీరు, కార్మిక శాఖ పన్నుల వసూళ్లపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఇ-శ్రమ పోర్టల్ లో కార్మికులందరి పేర్లు నమోదు చేయించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 3.54 లక్షల మంది కార్మికులను ఇ-శ్రమ పోర్టల్ లో చేర్పించాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1.93 లక్షల మంది వివరాలు నిక్షిప్తం చేశామన్నారు. గడచిన ఐదు నెలలలో 12,303 మంది




కార్మికుల వివరాలను పొందుపరిచామన్నారు. ఇ-శ్రమ పోర్టల్ లో కార్మికుల పేర్లు నమోదు ప్రక్రియలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. లక్ష్యాలు చేరుకునే వరకు ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 300 మంది కార్మికులను ఇందులో చేర్చాలన్నారు. క్షేత్రస్థాయిలో సచివాలయాల సిబ్బంది ద్వారా ఈ ప్రక్రియను వేగంగా చేపట్టాలన్నారు. 18 నుంచి 50 సంవత్సరాలలోపు కార్మికులందరిని ఇ-శ్రమలో చేర్చేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలను ఇ-శ్రమ పోర్టల్ లోకి చేర్చాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డీఆర్ఓ లవన్న, జిల్లా కార్మికశాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ వై రామకృష్ణ, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, గుంటూరు, ప్రకాశం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోలు కృష్ణ, బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ గోడౌన్ మలుపు వద్ద రోడ్డు ప్రమాదం

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు గ్రామంలోని గ్యాస్ గూడెం మలుపు వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చీరాల వైపు నుంచి పర్చూరు వెళుతున్న ఆటో పర్చూరు నుంచి చీరాల వస్తున్న ఆటో ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవ్వరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. స్థానిక ప్రజలు ఆటోలో ఉన్న వారిని సురక్షితంగా బయటకు తీశారు. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానిక ప్రజలు అంటున్నారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## కుష్టువ్యాధిపై విద్యార్థులకు అవగాహన

కొండపి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా పెట్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.అనూష విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడశీ జరిగింది అలాగే కుష్టు వ్యాధిని గురించి తెలియచేయడం జరిగింది. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ప్రిన్సిపాల్ చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యాంజలి 2.0పై శిక్షణ

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని విద్యా వనరుల కేంద్రంలో విద్యాంజలి 2.0 పై మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ 2 వెంకటేశ్వర్లు శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పాఠశాలల అభివృద్ధిలో నైతికంగాను ఆర్థికంగానూ ప్రజలు భాగస్వామ్యులయ్యేలా ప్రధానోపాధ్యాయులు చూడాలని అన్నారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు పాల్గొన్నారు.

## గరుడవాహనంపై ఊరేగిన స్వామివార్లు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు నాలుగవరోజు గురువారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణువు శ్రీనారాయణస్వామివార్లను గరుడవా హనంపై గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం లక్ష్మీదత్తాత్రేయ మహాసరస్వతి హోమపూజలు నిర్వహించి అనంతరం లఘుపూర్ణాహుతి నిర్వహించి మహానైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ప్రత్యేక హోమపూజలు నిర్వహించి తదుపరి ప్రత్యేకంగా అలంకరించిన గరుడ వాహనం మీద శ్రీదేవి భూదేవి సమేత శ్రీమ హావిష్ణువు శ్రీనారాయణస్వామిని నెలకొల్పి దేవస్థానం ఈఓ శ్రీ గిరిరాజ నరసింహబాబు, ధర్మకర్త కె.చిన



ఆదినారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ఉభయదా తలు పామూరు మండలం పోతవరం వాస్తవ్య లు ఇండ్లచెరువు వెంకటస్వామి, తిరుపతమ్మ దంప తులు మరియు కుటుంబసభ్యులచే ప్రత్యేక పూజలుచేసి అనంతరం మేళతాళాలు, బాణస ంచా పేలుళ్ల మధ్య వైభవంగా మిట్టపాలెం, కోవిలంపాడు గ్రామాల్లో స్వామివార్ల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలి : కె.రామలింగేశ్వరరావు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: సైబర్ మోసాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటి రీజనల్ అధికారి కె.రామలింగేశ్వరరావు సూచించారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లోభాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు అవార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇంకొల్లు రోటరీ గంగ భవనంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సైబర్ మోసాలు జరిగే విధానం గురించి, కే.వై.సి ఆవశ్యకతను గురించి అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్టులు




నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా లీడ్ మేనేజర్ కె.శివకృష్ణ, ఒంగోలు యూనియన్ బ్యాంక్ రీజనల్ అధికారి మహేంద్ర, ఇంకొల్లు శాఖ మేనేజర్ ఎస్.లింగారావు, ఇంకొల్లు ఏ.పి.ఎం అనూరాధ, సి.సిలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఆక్రమణ స్థలాన్ని పరిశీలించిన ఆర్డీఓ గ్లోరియా

పర్చూరు మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు.పర్చూరు లోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని శుక్రవారం బాపట్ల ఆర్డిఓ గ్లోరియా పరిశీలించారు. అక్రమణలో ఉన్న స్థలం మొత్తం 2.11 ఎకరాలు ఉన్నదని, దానిని అనేకమంది ఆక్రమించుకొని గృహాల నిర్మించుకున్నారని తెలిపారు. మండలంలోని అన్నంభొట్లవారి పాలేనికి చెందిన సామాజిక కార్యకర్త చెన్నుపాటి సింగయ్య ప్రభుత్వ స్థలం ఆక్రమణలో ఉన్నదని గతంలో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. పరిశీలించిన న్యాయస్థానం అక్రమంలో ఉన్న వారిని తొలగించి వారికి వేరే చోట ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. లబ్ధిదారులకు స్థానిక వ్యవసాయ మార్కెట్ వెనక ఉన్న స్థలంలో వేసిన ప్లాట్లలో లబ్ధిదారులకు కూడా స్థలాలు కేటాయించారు. వీరి వెంట తహసీల్దార్ బ్రహ్మయ్య, వీఆర్వో యార్లగడ్డ శ్రీనివాస రావు, గ్రామ కార్యదర్శి ఆళ్ల మస్తాన్ రావు, ముస్లిం సంక్షేమ కార్పొరేషన్ షేక్ షంషుద్దిన్, షేక్ హుస్సేన్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



## ఇంటి పన్ను వసూలు చేయాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గ్రామాల్లో ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలని డిఎల్‌డిఓ సువార్త కోరారు. డివెల్డిఓ పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశమును నిర్వహించారు. సమావేశమునందు ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని ఎటువంటి నిర్లక్ష్యము వహించరాదని, నగదు రహిత లావాదేవీ చేసి ఇంటి పన్నులను క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ ఎంపీడీవో జనార్ధన్, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





## ప్రసన్నాంజనేయ స్వామి హుండీ లెక్కింపు

- 77 రోజులకు 30.41 లక్షలు ఆదాయం

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు రిటైర్డ్ ఉద్యోగులు మొత్తం 70 మంది పాల్గొన్నారు. హుండీ లెక్కింపు ద్వారా 30,41,065 రూపాయల ఆదాయం సమకూరింది. గతంలో నవంబర్ 28వ తేదీన జరిగిన హుండీ లెక్కింపులో 97 రోజులకు గాను 39,17,645 రూపాయలు ఆదాయం రాగా ఆ రోజు నుంచి నేటి వరకు 77 రోజులకు 30,41,065 రూపాయల ఆదాయం సమకూరిందని ఆలయ కమిషనర్ తిమ్మా నాయుడు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పాలకమండలి చైర్మన్ చుండూరు మురళి సుధాకర్ రావు, పాలకమండలి సభ్యులు ఉన్నారు.

## 34వ జాతీయ నాస్తిక మేళా యప్రదం చేయండి



మార్టూరు, మేజర్‌న్యూస్: నాస్తిక సమాజం 34వ జాతీయ మహాసభలు ఈనెల 14,15 తేదీలలో నిడమర్రు చార్వాక ఆశ్రమంలో జరుగుతు న్నాయని అంబేద్కర్ యూత్ ఫోర్స్ నాయకులు సల్లూరి రాజ శేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించనున్న నాస్తిక మహాసభల లో అతిథులకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహాసభల్లో నాస్తిక, హేతువాద, అభ్యుదయవాదులు హాజరై జయప్రదం చేయాలని రాజశేఖర్ పిలుపునిచ్చారు.

## బాధితులకు నగదు అందజేసిన ప్రధానోపాధ్యాయులు

ఉలవపాడు, మేజర్ న్యూస్: మండలంలోని కరేడు పంచాయితి అలాగాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన రావినూతల లక్ష్మి, రావీనూతల బేబీ ప్రసన్న ఆటో ప్రమాదానికి గురైన రెండు కుటుంబాలకు కరేడు జడ్పీ హెచ్ఎస్ ప్రధాన



ఉపాధ్యాయులు ఎస్.చంద్రమౌళి ఆధ్వర్యంలో సిబ్బంది మొత్తం కలిసి రూ.11500లు నగదును ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయ కులతో కలిసి ప్రధానోపాధ్యాయులు శుక్రవారం బాధితులకు అందజేశారు.

## శేష బ్రహ్మచారి కలిసిన ముస్లిం వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

పర్చూరు, మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కోడూరి శేష బ్రహ్మచారిని ముస్లిం వెల్ఫేర్ హెల్ప్ సొసైటీ సభ్యులు బ్రహ్మచారి కార్యాలయంలో



మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ముస్లిం వెల్ఫేర్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో. ముస్లిం వెల్ఫేర్ హెల్ప్ స్టేట్ అధ్యక్షుడు ఎస్.కె మీరసా బాబు సెక్రెటరీ. నియోజకవర్గ అధ్యక్షుడు బొల్ల తదితరులు పాల్గొన్నారు.



## రౌండ్ టేబుల్ సమావేశంలో ఎంపి

బాపట్ల, మేజర్‌న్యూస్: న్యూఢిల్లీలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆఫీస్ ఆఫ్ పబ్లిక్ అఫైర్స్ ఆఫ్ ది బహాయిస్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో పలువురు పార్లమెంట్ సభ్యులతో కలిసి లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ చర్చల్లో భాగస్వామ్యం పంచుకున్నారు. లింగ సమానత్వం కోసం కార్యచరణ ఇంటి నుండే ప్రారంభం (Action for Gender Equality: Begin at Home) అనే ఇతివృత్తంతో ఈ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహిళలకు సమాన అవకాశాలు కల్పించడంలో కుటుంబాల పాత్ర కీలకమని పేర్కొన్నారు.








# తీరంలో సంబరం

**సూర్యప్రతినిధి, ఒంగోలు, సింగరాయకొండ**

ప్రకాశం జిల్లాలోని పాకల బీచ్ నేడు పండుగ వాతావరణంతో కళకళలాడనుంది. జిల్లా పర్యాటక అభివృద్ధికి ఊతమివ్వాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న పాకల బీచ్ ఫెస్టివల్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇవాళ, రేపు రెండు రోజుల పాటు జరిగే ఈ వేడుకలో సముద్రతీర ప్రాంతం సందడి కేంద్రముగా మారనుంది. ప్రారంభోత్సవానికి ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు హాజరుకానున్నారు. ఫెస్టివల్ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, సంగీత ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. యువత కోసం వినోద కార్యక్రమాలు, క్రీడా పోటీలు కూడా నిర్వహించనున్నారు. బీచ్ పరిసర ప్రాంతాలను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. సందర్శకుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ బందోబస్తు, పార్కింగ్ సదుపాయాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. స్థానిక వ్యాపారులకు స్టాళ్లు కేటాయించడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఊతం లభించనుంది. ఈ ఫెస్టివల్ ద్వారా పాకల తీర ప్రాంతాన్ని పర్యాటక మ్యాప్‌పై మరింత ప్రముఖంగా నిలబెట్టాలని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల పాటు సముద్ర అలల నడుమ సంబరాల సందడి నెలకొననుంది. రాష్ట్ర పర్యాటక మ్యాప్‌లో పాకల బీచ్‌ను స్టార్ డెస్టినేషన్‌గా నిలబెట్టే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలోని 100 ప్రముఖ పర్యాటక బీచ్‌లలో ఒకటిగా పాకల బీచ్‌ను అభివృద్ధి చేసిన ప్రభుత్వం, ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న పాకల బీచ్ ఫెస్టివల్ పర్యాటక రంగానికి కొత్త ఊపు ఇవ్వనుంది.

### పర్యటకంగా అభివృద్ధి: కలెక్టర్



జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ ఇవాళ, రేపు నిర్వహించే పాకల బేచ్ ఫెస్టివల్‌తో పర్యాటక బీచ్‌గా పాకల బీచ్‌ను మరింతగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందన్నారు. బీచ్‌ను ఒకసారి అభివృద్ధి చేసి సదుపాయాలు కల్పిస్తే ప్రజలంతా బీచ్ ను సందర్శించి ఎంతో ఆనందంగా, సంతోషంగా గడుపుతారన్నారు. ఈ పాకల బీచ్ లోతు తక్కువతో సురక్షిత బీచ్ అని కలెక్టర్ తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న పాకల బీచ్ ఫెస్టివల్ లో సందర్శకులను అలరించే, ఉత్సాహ పరిచే అనేక సాంస్కృతిక కార్యక్ర మాలు, వినోద కార్యక్రమాలు, ఫుడ్ స్టాల్స్, వాటర్, బీచ్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రజలు ఈ బీచ్ ఫెస్టివల్‌కు హాజరై సంతోషంగా గడపాలని కోరారు.

### ప్రజలు తరలిరావాలి : దామచర్ల సత్య

పాకల బీచ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ నేషనల్ హైవే నుండి 6 కిలోమీటర్ల దూరంలో వున్న పాకల బీచ్ వద్ద ఈనెల 14,15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తు న నిర్వహించబోతున్న బీచ్ ఫెస్టివల్ లో ప్రకాశం జిల్లా ప్రజలు కుటుంబ సభ్యులతో తరలివచ్చి సముద్ర తీరాన అహ్లాదకరమైన వాతావరణంలో రెండు రోజులపాటు సంతోషంగా గడపాలని పిలుపునిచ్చారు. తీర ప్రాంతల అభివృద్ధిలో భాగంగా ప్రజలకు వినోదం, ఉల్లాసం అందించేందుకు ముఖ్యమంత్రి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. రెండు రోజులపాటు నిర్వహించ బోయే బీచ్ ఫెస్టివల్‌లో వాటర్ స్పోర్ట్స్, సంస్కృతిక కార్యక్ర మాలతో పాటు అనేక వినోద కార్యక్రమాలు ఉంటాయ న్నారు. బీచ్ అందాలను తిలకించేందుకు హెలికాప్టర్ రైడ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలోని ప్రజలం తా ఈ వేడుకల్లో పాల్గొని బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.

### కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : ఎస్పీ

14, 15 తేదీలలో సింగరాయకొండ మండలంలోని పాకల బీచ్‌లో నిర్వహించనున్న పాకల బీచ్ ఫెస్టివల్ సందర్భంగా చేపట్టిన భద్రతా, ట్రాఫిక్, సముద్ర స్నానాల ఏర్పాట్లను ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజుతో పాటు జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి పరిశీలించారు. ఫెస్టివల్‌కు భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని బీచ్ పరిసర ప్రాంతాలు, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ ప్రదేశాలు,కార్యక్రమాల వేదికల గురించి అధికారులతో ఎస్పీ సమీక్షించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక మార్గాలు, వేర్వేరు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైన చోట్ల ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సముద్ర స్నానాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే స్నానాలకు అనుమతి ఇవ్వాలని, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మెరైన్ సిబ్బంది, గజ ఈతగాళ్లు, పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. అదనంగా, ఫెస్టివల్ ప్రాంతమంతా సీసీటీవీ, డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా కొనసాగుతుందని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలు, పిల్లల భద్రత కోసం ప్రత్యేక సిబ్బంది, గస్తీ బృందాలు నియమించామని తెలిపారు. పాకల బీచ్ ఫెస్టివల్‌లో వినోదాత్మక, జబర్దస్త్ ప్రోగ్రాం, హెలికాప్టర్ రైడ్, స్పీడ్ బోట్స్ రైడ్ వంటి ప్రత్యేక ఆకర్షణగా మరియు వివిధ వంటలు మరియు అనేక రకాల ఆకర్షణలు కలిగిన వెలుగులతో జరిగే ఈ పాకల బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు.

# మహాశివరాత్రికి అధికారులు బాధ్యతతో పని చేయాలి

## శ్రీ బాలకోటేశ్వరస్వామిని భక్తులు ప్రశాంతంగా దర్శించుకోవాలి

## స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

రేపల్లె, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శివ భక్తులకు ఎలాంటి ఇబ్బందుల లేకుండా దర్శనం చేసుకొని విదంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా.కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం రేపల్లె రెవిన్యూ డివిజన్, రేపల్లె మండలం,ఆరవ పల్లి గ్రామం నందు ఉన్న శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవస్థానము నందు మహాశివరాత్రి ఉత్సవాలలో బాగంగా మహా శివ రాత్రి పండుగకు ముందస్తు ఏర్పాట్లు పై ఆలయ కమిటీ సభ్యులు మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా శ్రీ బాల కోటేశ్వరస్వామి వారిని దర్శించుకొనేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా 65 శివాలయాలలో ఉత్సవాలు జరుగుతాయని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని



ఏర్పాట్లును శనివారం ఉదయం కల్లా పూర్తి చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేవాలయాలలో పూజా కార్యక్రమాల కొరకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరితే సురక్షితమైన విధానంలో క్రమబద్ధంగా నియంత్రణ చేయాలన్నారు. ప్రతి ఆలయంలో క్యూ పద్ధతిని అమలు చేయాలన్నారు. అలాగే విగ్రహాల భద్రత, దొంగతనాలు, తొక్కిసలాటు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్ల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజలు అధికంగా వచ్చే ఆలయాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు కలిగితే కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కి సమాచారం ఇవ్వాలన్నారు. 5 వేల నుంచి ఒక లక్ష జనాభా హాజరయ్యే శివాలయాలు ఆరు ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించామన్నారు. అమర్తలూరు మండలంలో గోవాడ గ్రామం, రేపల్లె మండలం అరవపల్లి గ్రామంలో బాల కోటేశ్వర స్వామి దేవాలయం, చిన్నగంజాం మండలం సోపిరాల గ్రామం, చిన్నగంజాం మండలం బాలకోటేశ్వర స్వామి దేవాలయం, చండూరు మండలం బాలకోటేశ్వర స్వామి దేవాలయం కొల్లూరు మండలం కోటిపల్లి శివాలయాలకు అత్యధిక సంఖ్యలో జనాభా వస్తారన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్లు మోర్ల శ్రీనివాసరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి దివి వెంకట అప్పలాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మూరి సత్యం, ఎంపీడీఓ, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీని సందర్శించిన కొరిశపాడు విద్యార్థులు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలను వీక్షించేందుకు ప్రకాశం జిల్లా కొరిశపాడు మండలం, తమ్మవరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శుక్రవారం అసెంబ్లీని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. “విద్యార్థి దశ నుండే విద్యార్థులలో రాజకీయ చైతన్యం మరియు నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇలాంటి సందర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయి“ అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నతమైన చట్టసభలు ఎలా పనిచేస్తాయి, ప్రజల సమస్యలపై చర్చలు ఎలా జరుగుతాయి అనే అంశాలను ప్రత్యక్షంగా చూడటం ద్వారా విద్యార్థులకు మంచి అవగాహన కలుగుతుందని ఆయన తెలిపారు.



సందర్భంగా స్పీకర్, డిప్యూటీ స్పీకర్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించి, వారిని ఉన్నత లక్ష్యాల దిశగా పయనించాలని ఆకాంక్షించారు. తమ నియోజకవర్గ మంత్రి సమక్షంలో అగ్రనేతలను కలవడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్యోగులకు ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి: ఎస్టీయు

సూర్య ప్రతినిధి బాపట్ల

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని, పి ఆర్ సి కమిషన్ నియమించి తక్షణమే ఐ ఆర్ (మధ్యంతర భృతి) ప్రకటించాలని, సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలుచేయాలని, ఉద్యోగులు రిటైరైన వెంటనే పెన్షన్ ప్రయోజనాలు కల్పించాలని తదితర డిమాండ్లతో రాష్ట్రోపాధ్యాయ సంఘం బాపట్ల జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక బకాయిలు చెల్లించాలని సిపిఎస్ స్థానంలో అందరికీ




ఆమోదయోగ్యమైన పెన్షన్ విధానాన్ని ప్రకటిస్తామని నాటి కూటమి ప్రభుత్వ పెద్దలు హామీ ఇచ్చి ప్రభుత్వం మిన్నకుండి పోయిందని, ఎన్నిసార్లు ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ ప్రభుత్వంలో చలనంలేని పరిస్థితుల్లో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూ మూడు దశల పోరాటానికి పిలుపునిచ్చిందని మొదటి దశ జనవరి 30వ తేదీన అన్ని మండల తాహసిల్దార్ కార్యాలయాల్లో ప్రాతినిధ్యం చేయడం జరిగిందని, రెండో దశలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ల వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించమని, మూడవ దశలో భాగంగా ఫిబ్రవరి 25న చలో విజయవాడ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కావున ఉద్యోగులు, ఉపాధ్యాయల, పెన్షనర్ల నుంచి వస్తున్న వ్యతిరే కతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణ ఆర్థిక బకాయిలు చెల్లించాలని లేనిపక్షంలో మిగిలిన సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్య మం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. సిపిఐ పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ ఉపా ధ్యాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనా డాలని, ఎన్నికల మేనిఫెస్టో హామీలను నిలబెట్టుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండ లల నుండి ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నారు.



## 16న ఉచిత దంతవైద్య శిబిరం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల బేర్ క్రిష్టియన్ ఆసుపత్రి వద్ద ఈ నెల 16వ తేది నుంచి 20 తేది వరకు ఉచిత దంత వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు బేర్ క్రిస్టియన్ ఆస్పటల్ సీఈవో డాక్టర్ చిక్కాల నతానియేలు ఫెడ్రిక్ తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జెర్రి రౌస్, డాక్టర్ క్యాండి రౌస్, డాక్టర్ జెనెట్ బృందం ఆధ్వర్యంలో అమెరికా దేశమునుండి తీసుకువచ్చిన అత్యాధునిక పరికారాలతో దంత పరీక్షలు చేస్తారని చెప్పారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే శిబిరం ఉంటుందని తెలిపారు. చీరాల, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అయితే వైద్య శిబిరానికి హాజరయ్యే వారు..ఒక రోజు ముందుగా బేర్ క్రిష్టియన్ ఆసుపత్రికి చేరుకొని తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన చెప్పారు.




## విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ అందజేత

అద్దంకి, మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు 50 మంది కి ఎగ్జామ్ మెటీరియల్ ను శుక్రవారం అందజేశారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు త్రివిక్రమ ఎంటర్ప్రైజెస్ ప్రొప్రయిటర్ తాత సురేష్ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంస్థ చైర్మన్ పాకనాటి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ మెటీరియల్ ను విద్యార్థుల సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవయ్య, సంస్థ ప్రెసిడెంట్ పేరం సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనుగుంట శ్రీనివాసరావు, కోశాధికారి బి నాగార్జున, సభ్యులు భాష, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన 108 సిబ్బంది

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో 108 అంబులెన్స్ సర్వీస్ లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈఎంటి మరియు పైలట్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదనంగా జీతం పెంచిన నేపథ్యంలో శుక్రవారం భట్టిప్రోలు 108 సిబ్బంది సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ ఇప్పటికే ఉద్యోగం యొక్క జీతం కుదనంగా నెలకు రూ 2,000 లు పెంచడం తోపాటు ఐదు,పది సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్ గ్రేడ్ చేసేందుకు నిర్ణయించడం ద్వారా ఉద్యోగులకు మరింత ఆర్థిక వేసులుబాటును అందించారన్నారు. 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలకు ఉద్యోగులైన ఈఎంటి మరియు పైలెట్లు అందరూ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈనెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏకైక సంఘం అయిన ఏపీ 108 సర్వీస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్,సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే పాంప్లెట్లను,ముఖ్యమంత్రి చిత్రపటాలను వాహనం ముందు ప్రదర్శిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎంటిలు సముద్ర మహేష్,పైలెట్లు జ్ఞానసుందరరావు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 108 ఉద్యోగుల జీతాలు పెంచటం హర్షణీయం

నగరం, మేజర్‌న్యూస్: రాష్ట్ర అంబులెన్స్ సర్వీస్‌లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈఎంటి, పైలట్లకు ప్రభుత్వం ప్రతినెలా 2 వేల రూపాయిలు పెంపుదలచేసి, 5, 10 సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసుకున్న వారందరికీ ఆటోమేటిక్ స్లాబ్ అప్‌డేషన్ చేసి జీతాలు అందజేయటం పట్ల



హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన నగరం సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు భవ్య హెల్త్ సర్వీసెస్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. విధి నిర్వహణలో భాగంగా ఆపదలో ఉన్నవారికి మరింత మెరుగైన సేవల్ని అందించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువస్తామని వారు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో 108 వాహనం ఈఎంటిలు ఎం. సత్యనారాయణ, జి. శ్రీకాంత్, పైలట్లు ఎస్. రంగనాథ్, ఎస్.కె. బాషా పాల్గొన్నారు.



## సాయిబాబా ప్రతిష్ఠా వార్షికోత్సవాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల కొత్త బస్టాండ్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా వారి దేవాలయంలో సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ జరిగి 30 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా 30వ వార్షికోత్సవం లో భాగంగా శుక్రవారం చాప సుబ్రహ్మణ్యం దంపతులచే అఖండ దీప స్థాపన తో వార్షికోత్సవాలు ప్రారంభించారు. అర్చకులు సాయి సాయికి బాబాకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. కమిటీ కార్యదర్శి పి వీరయ్య మాట్లాడుతూ 30 వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం అఖండ దీప స్థాపన సప్తహం సాయి నామం జపం,ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక హారతులు ఇవ్వడం జరిగిందని 15 తారీకు సాయిబాబా నగరోత్సవం వైభవంగా నిర్వహిస్తామని ఈ కార్యక్రమం నందు భక్తులందరూ పాల్గొవాల్సిందని కోరారు. కార్యక్రమంలో బాపట్ల శిరిడి సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు రాజ్యలక్ష్మి సహాయ కార్యదర్శి ఆంజనేయులు శర్మ గోవిందరావు కృష్ణ సాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కృతజ్ఞతలు తెలిపిన 108 అంబులెన్స్ సిబ్బంది

కొల్లూరు, మేజర్‌న్యూస్:ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్‌లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈ.యం.టి మరియు పైలెట్ లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అప్పటి జీతంనకు అదనంగా ప్రతి ఒక్క ఉద్యోగికి నెలకు 2000 రూపాయలను పెంచారు. ఇది కాకుండా,5,10 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకొన్న, వారికి తర్వాత నెల నుండి పెరిగిన జీతం అందే విధంగా చేశారు. 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను ఉద్యోగులు అందరూ హర్షిస్తున్నారు. ఈ నెల నుండి పెరిగిన జీతాలు చేతికి అందడం తో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న108 ఉద్యోగులు అందరూ సీఎం చంద్రబాబు నాయుడు,మరియు భవ్య




సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సిబ్బంది మాట్లాడుతూ విధినిర్వహణలో ఆపదలో ఉన్నవారికి మెరుగైన సేవలు అందించి ప్రభుత్వానికి మరియు భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరి. సుజాత, మేకతోటి ప్రసన్న, కృష్ణమోహన్, రవి పాల్గొన్నారు.




## మహాప్రస్థానం వాహనం ఏర్పాటు చేయాలి: సిపిఎం

బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల ఏరియా హాస్పిటల్ లో మహాప్రస్థానం వాహనం ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య శుక్రవారం డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ బాపట్ల చుట్టుపక్కల ప్రాంతాల నుండి నీరు పేదలు పెద్ద సంఖ్యలో కార్పొరేట్ ఆసుపత్రుల చార్జీలు భరించలేక రోజు 400 మంది ఆసుపత్రికి వస్తున్నారని జిల్లా కేంద్రమైన ఇంతవరకు ఏరియా ఆసుపత్రిని జిల్లా కేంద్ర ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయలేదని, అధికారుల రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిన ఇంతవరకు పట్టించుకోకపోవడం విచారకరమని ,జిల్లా ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచిన అధికారులు ఆసుపత్రి పై శీతకన్ను వేశారని ఆయన ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మజుశీదార్, కొండయ్య శరత్ సుభాషిని మణిరత్నం రాజ్ కుమార్ చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## పేద రైతులను ఆదుకోండి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గడచిన కొన్ని సంవత్సరాలుగా భూములను సాగు చేస్తున్న రైతులకు పాస్ పుస్తకాలను అందించాలని జనతా పార్టీ కార్యదర్శి తాతా సాయిబాబు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అందిస్తే రైతులు సాగు చేసుకునేందుకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. గతంలో ప్రభుత్వంలోని మంత్రులు, నాయకులు త్వరలో పాసు పుస్తకాలను అందిస్తామని తెలిపినప్పటికీ రెవెన్యూ అధికారులు ఆ విషయాన్ని కార్యరూపంలో పెట్టకపోవడం విచారకరమన్నారు.

## దేవస్థానాలలో భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం అదేవిధంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన దేవస్థానం లకు వచ్చు భక్తుల దర్శన సౌకర్యం కల్పించడానికి భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు రాష్ట్రప్రభుత్వం ఉన్నతాధికారుల ఆదేశాలు,కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచనల మేరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నారాయణస్వామి దేవస్థానం ఈఓ శ్రీగిరిరాజ నరసింహాబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అదేవిధంగా భైరవకోన దేవస్థానం ఈఓ డి.వంశీకృష్ణారెడ్డి, ట్రస్టుబోర్డు చైర్మన్ ముప్పాళ్ల శ్యామసుందరరాజు ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన దేవస్థానంలలో దర్శనం కలిగేలా నూతనంగా ప్రభుత్వం,ఎమ్మెల్యే సూచనల మేరకు నిబంధనలు అమలు చేస్తున్నట్లు వారు తెలిపారు. నూతన నిబంధనల ప్రకారం మహాశివరాత్రి రోజున నారాయణస్వామి దేవస్థానం నందు ప్రముఖులకు స్థానికులకు ఉదయం 5గంటల నుండి 9గంటల వరకు ప్రత్యేక దర్శనం చేసుకోగలరని తదుపరి వచ్చువారు యధావిధిగా క్యూలైన్లు ద్వారా స్వామివారి దర్శనానికి వెళ్ళవలసి ఉంటుందని భక్తులందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పించి దర్శనాలకు అవకాశం కల్పించినట్లు ప్రముఖులు స్థానికులు భక్తులు సహకరించాలని ఈఓ శ్రీగిరిరాజ నరసింహాబాబు,ధర్మకర్త కె.చినఆదినారాయణ భక్తులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా భైరవకోనలో ప్రముఖులకు స్థానికులకు ఉదయం 5గంటల నుండి 9గంటల వరకు అదేవిధంగా సాయంత్రం 4గంటల తరువాత ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించనట్లు తెలిపారు.



## పిన్నిబోయినవరిపాలెం, ఈస్ట్ బాపట్లలో ఈ-పంట పరిశీలన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలోని పిన్నిబోయినవరిపాలెం, ఈస్ట్ బాపట్లలో e -పంట, APFR ఫార్మర్ ఐడి పరిశీలించటం జరిగింది. ప్రతి రైతు పంట నమోదు చేసుకోవలని తెలియచేయడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల,ఝాఝు ధనరాజు, మండలం వ్యవసాయ అధికారి ఎ. శారద, గ్రామ వ్యవసాయ సంచాలకులు గోపి క్రిష్ణ, రత్న మహాలక్ష్మి పాల్గొనటం జరిగింది.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## భక్తులకు సౌకర్యాలు కల్పించాలి: ఆర్డీవో గ్లోరియా

బాపట్ల, మేజర్‌న్యూస్: మహాశివరాత్రిని పురస్కరించుకుని స్వామి వారిని దర్శించుకునే భక్తులకు ఏటువంటి సమస్యలు తలెత్తకుండా దేవస్థానం కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేయాలని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా అన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి డీఎస్పీ జగదీష్ నాయక్,తహసిల్దార్ షలీమా, దేవస్థానం కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ శివరాత్రి పురస్కరించుకొని స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకోవడానికి వస్తారని వచ్చే ప్రతి ఒక్కరికి ఏటువంటి అవంతరాలు ఎదురవకుండా పగడ్బందీగా చర్యలు తీసుకోవడంతో పాటు గుంటూరు బాపట్లకు ప్రధాన రహదారి అయిన దారిలో ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసులు జాగ్రత్త తీసుకోవాలన్నారు. భక్తులకు దేవస్థానం నుండి మెడికల్ క్యాంప్, మంచినీటి సౌకర్యం,బయో టాయిలెట్స్, తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా పూజా కార్యక్రమాలు జరగాలని అందుకు తగ్గట్టుగా దేవస్థానం కమిటీ సభ్యులు ప్రణాళికతో కార్యక్రమాలను రూపొందించుకోవాలని వివరించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీనివాసరావు గ్రామస్తులు ఉన్నారు.



## ఎన్టీఆర్ ఇంజనీరింగ్ కళాశాల స్పెషల్ క్యాంప్

బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ మూడవరోజు శుక్రవారం కొత్తపాలెం వ్యవసాయ ఇంజనీరింగ్ కు సంబంధించిన వివిధ పంటలకు ఉపయోగించే ఆధునిక యంత్రములు కళాశాల వారు తయారుచేసిన చిన్నచిన్న పనిముట్లు రైతులకు ప్రదర్శనగా ఉంచి గ్రామ రైతులకు అవగాహన కల్పించడం జరిగింది మధ్యాహ్నము చెరుకూరు ఏ కే ఎమ్ ఆర్ హై స్కూల్ నేరెళ్ల సుబ్బయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8 9, 10వ తరగతి విద్యార్థులకు క్విజ్ వ్యాచారచన ఆటల పోటీలు నిర్వహించి తగిన బహుమతులు ఇవ్వటం జరిగినది పిల్లలు ఈ ఆటలలో ఎంతో ఉత్సాహభరితముగా పాల్గొని పాటలు ప్రదర్శించారు 8 9,10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ డి విజయ్ కుమార్ డాక్టర్ ఎం అశోక్ కుమార్ కళాశాల అధ్యాపక సిబ్బంది డాక్టర్ ఏ శ్రీనివాసరావు డాక్టర్ బి రాజ్ కిరణ్ డా కె వి ఎస్ రమిరెడ్డి మరియు ఫైనల్ ఇయర్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



## బడే నాయబ్‌ను కలిసిన ఎపిటీఎఫ్ నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి సీనియర్ నాయకులు షేక్ నాయబ్ రసూల్(బడే) (చంద్రపూర్, మహారాష్ట్ర)ను ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఎపిటీఎఫ్) నాయకులు జిల్లా అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ అధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మహాశివరాత్రి సందర్భంగా గ్రామానికి వచ్చిన బడే నాయబ్ రసూల్‌ను ఎపిటీఎఫ్ నాయకులు కలిసి డైరీ, క్యాలెండర్ అందజేసి గ్రామాభివృద్ధి, సమాజసేవల్లో పాల్గొంటూ దాతృత్వానికి ఆదర్శంగా నిలుస్తున్న సేవలు అభినందనీయమని అన్నివర్గాల ప్రజల అభిమానాన్ని పొంది ఉన్నతస్థాయిలో మరింత అభివృద్ధి చెందాలని ఎపిటీఎఫ్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఎపిటీఎఫ్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల 56వ వార్షికోత్సవ వేడుకలు



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: ప్రభుత్వ జూనియర్ కళాశాల 56వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపట్ల జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారిణ×జూ జికె జుబేరు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. జీవితంలో విద్యార్థి జీవితం చాలా సంతోషంగా గడపాలి ఆ సంతోషంలో విద్యార్థులు బంగారు భవిష్యత్తుని నిర్మించుకొనుట కోసం ఈనెల 23వ తేదీ నుంచి జరగనున్న పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించుట కోసం విద్యార్థులు అందరూ కృషి చేయాలని తెలిపారు. విద్యార్థి పరీక్షల అనంతరం ఉన్నత విద్యను అభ్యసించుట కోసం వివిధ రకాలైన పోటీ పరీక్షలు నిర్వహిస్తారు. ఆ పరీక్షల కొరకు సమయం వృధా చేసుకోకుండా కృషిచేసి కలల గమ్యాన్ని చేరుకోవాలి అని తెలిపారు. కళాశాల అభివృద్ధి కోసం అధ్యాపకులు అందరూ వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్ లు పెంచాలి. కళాశాల అభివృద్ధికమిటీ పెద్దలు రామకృష్ణంరాజు,శ్రీనివాస రాజు కళాశాల గతంలో ఎంతో మంది విద్యార్థులు విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. కళాశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. కళాశాల అభివృద్ధికి బాపట్ల శాసనసభ్యులు వేగేస్తున్న నరేంద్ర వర్మ సహకారం అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటారు అని తెలిపారు. తదనంతరం వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు మరియు ప్రీఫైనల్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జుబేర్, శ్రీనివాసరాజు, రామకృష్ణారావు చేతుల మీదగా బహుమతి ప్రధానం చేశారు. ఫిజికల్ డైరెక్టర్ ఎస్ సుధాకర్ రెడ్డి, సాఫ్ట్బాల్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము తరపున జాతి టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యము వహించిన పి వెంకటరమణకు 2116/- దివంగత లైబ్రేరియన్ మాధవి స్మార్థం ప్రదానం చేశారు. కబడ్డీ క్రీడలో రాష్ట్రస్థాయిలో బంగారు పద్దాకం పొందిన టీ తేజకు 1516/-త్రో బాల్ క్రీడ నందు రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో పాల్గొన్న బి పూజితకు 1116/- నగదు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అందరూ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## తిరుణాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూద్దాం





రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గం అరవపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరుణాలను విజయవంతంగా భక్తులకు ఇబ్బంది లేకుండా దేవుని దర్శించుకునే భాగ్యం కల్పిద్దామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం దేవస్థాన ప్రాంగణాన్ని అధికారులతో సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ శాఖల అధికారులతో వసతులపై ఆరా తీసి పలు సూచనలు సలహాలు అందజేశారు. శనివారం రాత్రి నుంచి పశువులతో రైతులు తీర ప్రాంతాల నుంచి వస్తారని పశువులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుడి చుట్టూతా ప్రదక్షిణలు చేసుకుని ప్రశాంతంగా భక్తులు తమ మొక్కుబడులు తీర్చుకొని వెళ్లే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని కోరారు. ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ మల్లికార్జున రావుకు సూచించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి దివి వెంకట అప్పలాచార్యులు ఆ భక్తుల సౌకర్యార్థం బారికేడ్లు ఏర్పాటు చేసి క్యూ లైన్ లో ఏర్పాటు చేస్తున్నామని వచ్చిన ప్రతి భక్తులకు ప్రసాదం కూడా అందుబాటులో ఉందని తెలిపారు.

## థాంక్యూ సీఎం సార్




దర్శి, మేజర్‌న్యూస్: ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్‌లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈ.యం.టి, పైలెట్‌లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు ప్రభుత్వం అప్పటికే ఉన్న ఉద్యోగి జీతంకు అదనంగా ఉద్యోగికి నెలకు 2000 రూపాయలను పెంచడంతో బాటు, 5సం.లు, 10సం.లు సర్వీస్ పూర్తి చేసుకొన్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్గ్రేడేషన్ చేయవలెనని నిర్ణయించడం ద్వారా వారికి మరింత ఆర్థిక వెసులుబాటును అంది ంచారు. 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందిం చిన ఆర్థిక పెంపుదలను ఉద్యోగులు అయిన ఈ.య ం.టి, పైలెట్లు అందరూ హర్షిస్తున్నారు. ఈ నెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడం తో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు అందరూ ఆంధ్రప్రదేశ్ 108 సర్వీస్లో ఏకైక సంఘం అయిన ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్ -138 సీఐటీయూ అనుబంధం ఉద్యోగ సంఘం ద్వారా థాంక్యూయు సీఎం సార్, థాంక్యూయు భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్" అనే పాంప్లేట్ లను విధులు నిర్వహించే వాహనం ముందు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా మేము చేస్తున్న విధినిర్వహణలో మరింత మెరుగైన సేవలు ఆపదలో ఉన్నవారికి అందించి ప్రభుత్వానికి, భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకు వస్తామని ఇందుమూలంగా తెలియచేశారు. దర్శి 108 సిబ్బంది. కురంగి నరేష్ బాబు, షేక్. గౌస్ బాషా, ఆంధ్ర. వెంకట్రావు, దూదేకుల బాలజ్యోతి పాల్గొన్నారు.

## దేవస్థానం ముఖద్వార దాత మూడికొండయ్య యాదవ్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో ని బోయమ డుగుల పంచాయతీ వెంకటాయ చెరువు గ్రామానికి చెందిన ప్రముఖ సమాజ సేవకులు, పారిశ్రామికవేత్త మూడికొం డయ్య యాదవ్ స్వంతఖర్చు వెచ్చించి హైదరాబాద్ నగరంలోని మేడ్చల్ ప్రాంతం కీసర సమీపంలో నాగారంలో నిర్మించిన శివాలయం నల్లపోచమ్మ దేవస్థానం ముఖద్వారం నిర్మించిన సందర్భంగా దేవస్థానం నిర్వాహ కులు మూడికొండయ్య యాదవ్ దంపతులను ఘనంగా సత్కరించి అభి నందనలు తెలిపారు. ఈ సందర్భంగా మూడి కొండయ్య యాదవ్ మాట్లాడుతూ భగవంతునిద యతో స్వశక్తిమీద ఆర్థికంగా స్థిరపడినట్లు సంపాదించిన ఆర్థికంతో సమాజసేవలు దేవస్థానంల అభివృద్ధికి తన శక్తిమేర ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.



## ఏరియా వైద్యశాలకు నూతన స్వీకారం చుట్టిన కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఎవరైనా చనిపోయిన వైద్యశాల అభివృద్ధి నిధులు వాడి ప్రత్యేక ఆంబులెన్స్ ఏర్పాటు చేసి వారి స్వగృమానికి చేర్చాలని బాపట్ల జిల్లా కలెక్టర్ వి వాసుదేవ వినోద్ కుమార్ ఆదేశించారు. బాపట్ల ఏరియా వైద్యశాలకు పది కిలోమీటర్ల లోపు వ్యక్తి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు మృతదేహాన్ని గౌరవప్రదంగా వైద్యశాల నుండి సూపర్నెంట్ డాక్టర్ సిద్ధార్థ ఆధ్వర్యంలో రూ.1400 ప్రైవేట్ అంబులెన్స్ కు చెల్లించి మృతదేహాన్ని మృతిడి నివాసానికి పంపారు కార్యక్రమంలో బాపట్ల ఏరియా వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీశైలానికి తలపాగా వస్త్ర వాహన ప్రారంభం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైల మల్లన్నకు సమర్పించనున్న తలపాగా వస్త్రాన్ని తీసుకెళ్లే వాహనాన్ని వేటపాలెం మండలం దేశాయిపేటలో భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభించారు. ఈ వాహనం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంకు బయలుదేరింది.

చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య కుమారుడు మద్దులూరి గౌరీ అథర్నాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించి వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ పూజలు నిర్వహించారు. బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, శ్రీశైల దేవస్థాన తలపాగా కార్యక్రమ వర్కింగ్ ప్రెసిడెంట్ భూసం శ్రీనివాసరావు, హస్తినాపురం బట్ట సాంబశివరావు నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా దేవాంగ సామాజిక వర్గం తరపున సమర్పించే తలపాగా వస్త్రానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, సభ్యులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. భక్తుల హర్షధ్వానాల మధ్య వాహనం శ్రీశైలానికి బయలుదేరింది.

# జిల్లా కోర్టు నిర్మాణానికి భూమిని కేటాయించాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

బాపట్లలో జిల్లా కోర్టు నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సూచించారు. ప్రభుత్వ సేవలపై ప్రజా సానుకూల స్పందన, మహాశివరాత్రి ఉత్సవాలు, పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, కోర్టు భవనాల స్థలాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఏపీ సచివాలయం నుంచి సిఎస్ శుక్రవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సేవలపై ప్రజలు సంతృప్తి స్థాయి పెరగాలని సిఎస్ కోరారు. ఆ దిశగా లోపాలను సవరించుకుంటూ అధికారులు పనిచేయాలన్నారు.




ఇంటర్మీడియట్, పదో తరగతి పబ్లిక్ పరీక్షల సన్నద్ధతపై దృష్టి సారించాలన్నారు. పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్లలో జిల్లా కోర్టు ఏర్పాటుకు 2.8 ఎకరాల భూమిని గుర్తించి, కేటాయింపునకు సిద్ధంగా ఉంచామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సిఎస్ విజయ్ ఆనంద్ దృష్టికి తీసుకువెళ్లారు. బాపట్ల పట్టణంలోని భూమిని సిద్ధం చేశామని, ఈ విషయంపై జడ్జి తోనూ మాట్లాడామన్నారు. ప్రభుత్వ భూమికి ఎలాంటి సమస్య లేదని సిఎస్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి ఇన్చార్జి డిఆర్ఓ లవన్న, ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి జుబేర్, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల కొరతకు తావులేదు

పామూరు, మేజర్‌న్యూస్: రైతులకు అవసరమైన మేరకు యూరియాను అందుబాటులో ఉంచాం అని మండల వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీ నర్సాపురం రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియాను పంపిణీ చేశారు. గ్రామ రైతులకు ఆరు టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు రైతులు 3800 హెక్టార్లలో వరి, జొన్న, మినుము, ఉద్యానవన పంటలను సాగు చేశారని తెలిపారు. 1,261 హెక్టార్లలో సాగు పూర్తయినట్లు వివరించారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటివరకు మండలవ్యాప్తంగా 495 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా, రిటైల్ డీలర్ల ద్వారా పంపిణీ చేసినట్లు అబ్రహం లింకన్ తెలిపారు. రైతులకు ఎరువుల సరఫరా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చోట వెంటనే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.



## పెద్దపులివర్రు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తుకు అంతరాయం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలంలోని పెదపులివర్రు సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం గం 8:00 ల నుండి మధ్యాహ్నం గం 02:00 ల వరకు సబ్ స్టేషన్ నందు గల మరమ్మత్తుల కారణంగా విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని రేపల్లె డిప్యూటీ ఈ ఈ ఓ ఎస్ డి శ్యామ సుధాకర్ బాబు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు పాలెం, ఓలేరు,గొరిగపూడి,కోళ్లపాలెం పెసర్లం, పెదలంక, చింతమోటు, పెద్దపులివర్రు గ్రామ పరిధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## శ్రీశైల మల్లన్న తలపాగా వస్త్రం ఘన ఊరేగింపు

వేటపాలెం, మేజర్‌న్యూస్ : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేట పాలెం మండలం దేశాయిపేట గ్రామంలో శ్రీశైల మల్లన్న తలపాగా వస్త్రం గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధల మధ్య సాగిన ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. తలపాగా వస్త్రాన్ని నేసిన బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు బుసం శ్రీనివాసరావు నివాసం వద్ద నుంచి మేళతాళాలు, బాణాసంచా కాల్పులతో శివాలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తలపాగా వస్త్రాన్ని గ్రామమంతా సంప్రదాయ పద్ధతిలో ప్రదర్శిం చారు. ఈ తలపాగా వస్త్రాన్ని శ్రీశైలం మల్లికా ర్జున స్వామి దేవస్థానం లో జరిగే మల్లికార్జున భ్రమరాంబిక కళ్యాణ మహోత్స వానికి ముందు ఆలయ శిఖరానికి, నవనందుల కలయిక సందర్భంగా లింగోద్భవ సమయములో సమ ర్పించను న్నారు. దేవాంగపురి పంచాయతీ హస్తినాపురం



గ్రామ స్తుడు పృథ్వి వెంకట సుబ్బారావు సంప్రదాయ నియమాల ప్రకారం చిమ్మచీకటిలో అలంకరణ నిర్వహించడం ఈ ఉత్సవానికి ప్రత్యేకతగా నిలుస్తుంది. సంవత్స రం పొడవున ప్రతిరోజూ ఉదయం స్నానమా చరించి, శివనా మాలు జపిస్తూ, నియమ నిష్ఠలతో రోజుకు ఒక మూర చొప్పున నేసి ఈ పవిత్ర వస్త్రాన్ని సిద్ధం చేస్తారు. పండుగకు రెండు రోజుల ముందు ఈ వస్త్రాన్ని శ్రీశైల దేవ స్థానానికి అందజేయడం ఆనవాయితీగా కొనసా గుతోంది. గ్రామ ఊరేగింపులో రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు, జిల్లా ప్రతిని ధులు, మహిళా విభాగం సభ్యులు, యువ నాయకులు, గ్రామ సేవాధిపతులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.




## విద్యాంజలి 2.0 మండల స్థాయి శిక్షణ

వేటపాలెం, మేజర్‌న్యూస్ : విద్యాంజలి 2.0 వేటపాలెం మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల మరియు విద్యా కమిటీ చైర్మన్ ల శిక్షణా కార్యక్రమం శుక్రవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ గా ఎంఈఓ కె. శ్రీనివాసరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు, ఎన్జీవోలు, వాలంటీర్లు, కార్పొరేట్ సంస్థలను విద్యాంజలి పోర్టల్ ద్వారా పాఠశాలకు అనుసంధానం చేసి, వారి సహకారంతో మౌలిక వసతులు మరియు ఇతర సేవలు పొంది పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి మండలంలోని 46 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యా కమిటీ చైర్మన్ లు హాజరయ్యారు. రిసోర్స్ పర్సన్స్ గా జి. శ్రీనివాసరావు, ఎం. రవికుమార్ వ్యవహరించారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు దేవరకొండ. సరోజిని శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



## కెజిబివిలో రక్తహీనతపై అవగాహన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యార్థినులు శక్తివంతమైన పౌష్టికాహారం తీసుకుని రక్తహీనత లేకుండా అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ చెన్నకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు ప్రపంచ రక్తహీనత అవగాహన దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ చెన్నకృష్ణ మాట్లాడుతూ ఆడపిల్లలు రక్తహీనత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుని అందుకు తగిన ఆహారం తీసుకోవాలని రక్తం తగ్గడం వలన ఆరోగ్య సమస్యలు అధికంగా ఉంటాయని అందు కోసం విద్యార్థినుల్లో రక్తహీనత లేకుండా తగిన జాగ్రత్తలపై అవగాహన కలిగి గ్రామాల్లో ప్రజలకు రక్తహీనతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, జెవివి నాయకులు మాలకొండారెడ్డి, శంకర్, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గాడిపర్తివారిపాలెంలో కోడిపందేలపై పోలీసుల దాడి

- **ముగ్గురు అరెస్ట్.. రూ.7వేలు, 2 బైకులు స్వాధీనం**

చీమకుర్తి, మేజరన్యూస్: మండలంలోని గాడిపర్తివారి పాలెంలో కోడిపందాలు వేస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడిచేసి ముగ్గురు వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుండి రూ.7 వేల రూపాయలను, 2బైకులను, 2 కోళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## వెట్టిచాకిరి చట్టరీత్యా నేరం: మున్సిపల్ చైర్మన్

కనిగిరి, మేజర్‌న్యూస్: వెట్టి చాకిరి చట్టరీత్యా నేరమని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెట్టి విమోచన కూటమి,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు వెట్టి చాకిరి నిర్మూలనపై వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ, వెట్టిచాకిరీ అనేది మానవ హక్కులకు విరుద్ధమైన నేరమని ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకుని సమాజంలో అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు. కనిగిరి మండల విద్యాధి



కారి నారాయణ రెడ్డి, పిసిపల్లి ఎంఈఒ శ్రీనివాసచారి మాట్లాడుతూ ఎవరైనా బలవంతపు శ్రమకు గురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వెట్టి చాకిరి నిర్మూలనకు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు, బాలల అక్రమ రవాణాను అరికట్టడానికి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పల్లా కోటి రత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## రైల్వే లైన్ రావాలంటూ మసీదులో ప్రార్థనలు

అద్దంకి, మేజర్‌న్యూస్ : అద్దంకి రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో భవాని సెంటర్లోని దర్శి రోడ్డులో గల మసీదు వద్ద శుక్రవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాధన సమితి సభ్యులు మానికొండ రవిశంకర్, పిట్టల మధుసూదన్ రావు నేతృత్వం వహించారు. పిడుగురాళ్ల నుంచి అద్దంకి మీదగా ఒంగోలుకు ప్రత్యేక రైల్వే లైన్ ఏర్పాటు కావాలంటూ ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎస్.కె మహబూబ్ బాషా, అబ్దుల్లా మౌలానా, మస్తాన్ వలి, సలాం, మౌలాలి రఫీ ఉస్మాన్ తదితరులున్నారు.

## శ్రీశైలం వెళ్లే స్వాములకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా మహాశివరాత్రి పండుగ సందర్భంగా శ్రీశైలం వెళ్లే శివ స్వాములకు కాలి నడక భక్తులకు పలువురు స్నేహితుల ఆధ్వర్యంలో రూ. 2వేలు మజ్జిగ ప్యాకెట్లు శుక్రవారం పంపించేశారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి పండుగ సందర్భంగా శ్రీశైలం వెళ్లే భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కే రసూల్, బయ్య ఆంజనేయులు, నాగేళ్ళ వెంకటేశ్వర్లు, తంగిరాల భాస్కర్ రెడ్డి, యలకపాటి రవి బాబు, కొత్తపల్లి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## వీఆర్ఏ ఫణికి రిమాండ్

చీమకుర్తి, మేజరన్యూస్: మండల పరిధిలోని చీమకుర్తిలో బంగారం దుకాణం కుటుంబాన్ని బెదిరించి కోటి రూపాయలు పైన డిమాండ్ చేసిన కేసులో వీఆర్ఏ ఫణి ని అరెస్టు చేసి ఒంగోలు కోర్టులో హాజరు పరచగా స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించడం జరిగింది. వీఆర్ఏ ఫణి బంగారం దుకాణం కుటుంబాన్ని బెదిరించి, డబ్బులు ఇవ్వకుంటే చంపుతామన్న కేసులో ఫణిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచడం జరిగింది. అనంతరం స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

# పొదిలిలో 'అరుణాచల' ఆధ్యాత్మిక శోభ

## శివరాత్రి నుంచే గిరి ప్రదక్షిణ ప్రారంభం

పొదిలి, మేజర్‌న్యూస్: ప్రముఖ శైవ క్షేత్రం, దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పొదిలిలోని శ్రీ పార్వతీ సమేత నిర్మమహేశ్వర స్వామి ఆలయం మరో అద్భుత ఘట్టానికి వేదిక కానుంది. అరుణాచల క్షేత్రంలో భక్తులు ఎంతో పుణ్యప్రదంగా భావించే గిరి ప్రదక్షిణను తలపించేలా, ఈ ఏడాది మహాశివరాత్రి పర్వదినం నుంచే పొదిలిలోనూ ఈ నూతన సేవను ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ ఒగ్గు వెంకట్రా మయ్య శుక్రవారం అధికారికంగా వివరాలను వెల్లడించారు. ఈ ఆధ్యాత్మిక యాత్ర మహాశివరాత్రి రోజైన ఆదివారం అర్ధరాత్రి లింగోద్భవ కాల



మహాహారతి అనంతరం ఘనంగా ప్రారంభం కానుంది. సరిగ్గా అర్ధరాత్రి 12 గంటల తర్వాత భక్తులు ఈ ప్రదక్షిణను మొదలుపెట్టవచ్చు. ఆలయ కమిటీ నిర్ణయం ప్రకారం, గిరి ప్రదక్షిణ ప్రధాన శివాలయం నుండి ప్రారంభమై చిన్న బస్టాండ్, పెద్ద బస్టాండ్, రథం రోడ్ మీదుగా తిరిగి ఆలయం వరకు చేరుకుంటుందన్నారు. మొత్తం మూడు సార్లు ఈ మార్గంలో ప్రదక్షిణ చేయాలని కమిటీ నిర్ణయించిందన్నారు. ఈ పవిత్ర సేవలో పాల్గొనే భక్తులు ఖచ్చితంగా సాంప్రదాయ దుస్తులలో మాత్రమే రావాలని ఆలయ యంత్రాంగం స్పష్టం చేసింది. స్థానిక భక్తులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా ఈ నూతన ఆధ్యాత్మిక సేవలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి. భక్తులందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆలయ ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య కోరారు. ఈ నిర్ణయంతో పొదిలి పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. దక్షిణ కాశీలో గిరి ప్రదక్షిణ భాగ్యం కలగడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## రామతీర్థంలో పారిశుద్ధ్య పనులు, జంగిల్ క్లియరెన్స్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: దక్షిణ కాశీగా పేరొందిన రామతీర్థం పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలకు సంబంధించి పారిశుద్ధ్య పనులు జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. చీమకుర్తి మండలం లోని ఆర్ ఎల్ పురం గ్రామపంచాయతీలో రామతీర్థం శ్రీ మోక్ష రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవం ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం కోసం ఆర్ ఎల్ పురం గ్రామపంచాయతీ పంచాయితీ అభివృద్ధి అధికారి జి.నరేంద్ర ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్లు( జంగిల్ క్లియరెన్స్)ను తొలగించడంతోపాటు మరియు రోడ్లు శుభ్రం చేయడం జరిగింది. ఆదివారం మహాశివరాత్రి రోజు వచ్చేటువంటి భక్తుల సౌకర్యార్థం ఆహారము మరియు నీటి వసతి మరియు వైద్య సేవలను ఆర్ ఎల్ పురం గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయితీ అభివృద్ధి అధికారి జి.నరేంద్ర తెలిపారు

## ప్రమాదంలో గాయపడిన జింక



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జరుగుమల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో అడవి జింకను గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో ఆడది అయినా అది ఇంకా రోడ్డు మీద పడి ఉంది అయినప్పటికీ జింక కాలు బాగా గాయమైనట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం నడవలేని పరిస్థితిలో ఉంది. అయితే ఈ రహదారిలో జింక రోడ్డు మీద పడి ఉన్నప్పటికీ ఎవరు గుర్తించకపోవడం తో జింక అక్కడే ఉంది. అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చే వాళ్ళు కూడా కరువయ్యారు. గాయపడిన జింకను అటు పోయే స్థానికులు పోలీసు లకు సమాచారం అందించారు. దీంతో జరుగుమల్లి పోలీసులు గాయపడిన జింకను గుర్తించి అటవీ శాఖ అధికారులకు ఫోన్లో సమాచారం అందించారు.

## యుడిఎస్ సర్వేలో తప్పులు చేయకండి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ సచివాలయ పరిధిలో సిబ్బంది చేపడుతున్న యుడిఎస్ సర్వేలో తప్పులు చేయకుండా ఇచ్చిన టార్గెట్లు ఒక క్రమ పద్ధతిలో పూర్తి చేయాలని జిఎస్టిఎస్ అధికారి పి.సుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో సచివాల పరిధిలో చేపడుతున్న యుడిఎస్ సర్వేలు సందర్శించారు. చేసే పని సక్రమంగా చేయాలని మరోసారి గుర్తు చేశారు.

## 15, 16న శ్రీఅక్కమ్మ పేరంటాల తల్లి తిరునాళ్ల

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రామ గోపాలపురం పంచాయతీలోని కవ్వంపాడు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అక్కమ్మ పేరంటాల తల్లి ( వెంకటప్పయ్య స్వామి ) ఉత్సవాలు ఈ నెల 15వ తేదీ ఆదివారం, 16వ తేదీ సోమవారం రెండు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ తేదీ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయని రాత్రికి శ్రీ అక్కమ్మ పేరంటాల తల్లి ( వెంకటప్పయ్య స్వామి) ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, పాటకచేరి పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ 16వ తేదీ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు పొంగళ్ల కార్యక్రమం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు తరలివచ్చే భక్తులకు అన్నదానం, అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# పేదల కడుపుకొట్టే పార్టీ బిజేపి

### పేదల కడుపు నింపే పార్టీ కాంగ్రెస్
### వైఎస్ షర్మిలారెడ్డి పాకల 'రచ్చబండ' విజయవంతం
### ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ సారథ్యంలో షర్మిలమ్మకు సాదర స్వాగతం
### రచ్చబండలో మహిళలతో ముఖాముఖి

సింగరాయకొండ, మేజర్ న్యూస్: గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మోడీ సర్కార్ నిర్వీర్యం చేయాలని చూస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి విమర్శించారు. కేంద్ర పార్టీ ఆదేశాలతో చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర శు క్రవారం ఉమ్మడి ప్రకాశం జిల్లాలోకి ప్రవేశించింది. కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ సారథ్యంలో సింగరాయకొండ ముఖద్వారం దగ్గర వైఎస్ షర్మిలమ్మకు పార్టీ శ్రేణులు సాదర స్వాగతం పలికారు. అనంతరం పాకలలోని బిఆర్ అంబేద్కర్ నగర్ వద్ద రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా మహిళల తో ముచ్చటించారు. ఉపాధి హామీ పని తీరును అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ పాలన హయాంలో జరిగిన ఉపాధి హామీ పథకం పని తీరుకు ఇప్పుడు జరుగుతున్న ఉపాధి హామీ పథకం పని తీరుకు తేడాను ప్రజలకు వివరించారు. మోడీ సర్కార్ పాలనలో అన్నీ వర్గాల పేదలు అల్లాడిపోతున్నారని ధ్వజమెత్తారు.




పేదలకు ఆర్థిక వరంగా భావించే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందని మండిపడ్డారు. పేదల కడుపుకొట్టే పార్టీ బిజేపి, పేదల కడుపు నింపే పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వమని వివరించారు. భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదేనని ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి, తాడికొండ వెంకటేశ్వరరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాణి, రవి, మేకల సతీష్, జిల్లా బీసీ సెల్ చైర్మన్ ఉంగరాల శ్రీనివాసరావు, ఒంగోలు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గిడియన్, యువజన కాంగ్రెస్ నాయకులు రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## వెట్టిచాకిరి నిర్మూలనకు 50ఏళ్లు

### తహసిల్దార్. పి.సింగారావు

పంగులూరు, మేజర్‌న్యూస్: ఒకప్పుడు పేదలు, దళితులు, బలహీన వర్గాల బలవంతపు శ్రమకు గురైన దుస్థితి నుండి విముక్తి పొందేందుకు ప్రభుత్వం తీసు కున్న చారిత్రాత్మక నిర్ణయం వెట్టి చాకిరి నిర్మూలన చట్టమని తహసిల్దార్ పి. సింగారావు అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో పంగులూరు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద డిబిఆర్సి జిల్లా కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన వెట్టిచాకిరి నిర్మూలన 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సింగారావు మాట్లాడుతూ, ఈ చట్టం అమలు వలన అనేక కుటుంబాలు స్వేచ్ఛగా జీవించే హక్కు పొందినట్లు ఆయన తెలియజేశారు. మండల డిప్యూటీ తహసీల్దార్ డి. అర్జున్ మాట్లాడుతూ, సామాజిక సమానత్వం, మానవ హక్కుల పరిరక్షణ లో ఈ చట్టం కీలకపాత్ర పోషించిందని ,భవిష్యత్తులో కూడా బలహీన వర్గాల హక్కులను కాపాడటంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లేబర్ లైన్ ప్రతినిధి ఏ కిరణ్ కుమార్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి 108 సిబ్బంది ధన్యవాదాలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: ఆపద సమయంలో ఆపన్న హస్తం అందిస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు సంజీవనిలా సేవలం దిస్తూ, మేమున్నామంటూ క్షణంలో ప్రత్యక్షమయ్యే108 సిబ్బంది సేవలకు మహా కూటమి ప్రభుత్వం మమకారం చూపింది. ఎన్నో సంవత్సరాలుగా అరకొర జీతాలతో కుటుంబా లను భారంగా నెట్టుకొస్తున్న సిబ్బందికి,ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 49 ఊరటను ఇచ్చింది.వైకాపా ప్రభుత్వ హయాంలో జీతాలు పెంచాలంటూ ఎన్నో మార్లు ఆందోళనలు చేసిన వారి మొర ఆలకించిన నాథుడు లేకుండా పోయాడు.ఇచ్చే అరకొర జీతాలు కూడా మూడు నాలుగు నెలలకు కానీ పడేవికావు. మహాకూటమి ఎన్నికల హామీల అమలులో భాగంగా వాహనాలలో సేవలు




అందిస్తున్న ఈ.ఎం.టి, పైలట్, డేటా ఎంట్రీ ఆపరే టర్లకు వారు పనిచేస్తున్న సర్వీస్ ఆధారంగా, స్లాబ్ వారీగా జీతాలను పెంచారు. మార్చి నెల నుండి పెరిగిన జీతాలను సిబ్బంది, అందుకో నున్నారు. ఐదు నుండి పది సంవత్సరా లుగా సేవలు అందిస్తున్న సిబ్బందికి రూ.5వేల వరకు జీతభత్యాలు పెరగనున్నాయి. ముఖ్య మంత్రి నిర్ణయంతో ఆపదలో అందరికీ సేవలంది స్తున్న ఆపద్బాంధవుల కుటుంబాలలో ఆర్థిక ప్రగతి పెరిగి,ఆయా కుటుంబాలలో సంతోషం నెలకొంది.స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద 108 సిబ్బంది నాగరాజు, రామాంజనేయులు, అశోక్, శ్రీనివాసరావులు ముఖ్యమంత్రికి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు.

## మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

### ముత్యాల భారతి నారాయణరెడ్డి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల ప్రజలకు నాయకులకు భక్తులకు మహాశివరాత్రి పర్వదిన శు భాకాంక్షలు తెలువు తున్నట్లు మండలంలోని అయ్యలూరివారిపల్లె పంచాయతీ సర్పంచ్, వైసిపి జిల్లాప్రధాన కార్యదర్శి ముత్యాల భారతి నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్వతి పరమేశ్వరుల ఆశీర్వాదాలు పొంది ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంతంగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని పరమశివుని కటాక్షం ప్రతిఒక్కరికి లభించాలని కోరుకుంటూ హృదయపూర్వక మహాశివరాత్రి శు భాకాంక్షలు తెలుపుతున్నట్లు ముత్యాల భారతి నారాయణరెడ్డి అన్నారు.



# దద్దరిల్లిన కలెక్టరేట్ వద్ద ధర్నా

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎస్‌టియు ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్లకు ప్రభుత్వం తన మేనిఫెస్టో ప్రకటించిన హామీలు తక్షణమే అమలు పరిచే విధంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమంలో భాగంగా మార్కాపురం జిల్లా కలెక్టరేట్ వద్ద ఎఫ్‌టియు మార్కాపురం జిల్లా అధ్యక్షులు టికెయస్ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం నకు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంగళరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రయ్య ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్.దేశా నాయక్, ఆర్థిక కార్యదర్శి సిహెచ్ గాలయ్య, భారీ సంఖ్యలో రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంగళ రెడ్డి మాట్లాడుతూ నాలుగు పెండింగ్ డిఏలను ప్రకటించాలి, మెమో. 57 మేరకు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలి అనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రయ్య మాట్లాడుతూ సిపిఎస్ జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టికెయస్ ప్రసాద్, కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎస్‌టియు నాయకులు ర్యాలీగా వెళ్లి జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుకు వినతి పత్రం అందచేశారు. సిపిఐ నాయకులు అందె నాసరయ్య, కాసిం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి డివిజన్ నుండి నరసింహారెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, శ్రీలత, రాజా, వెంకటేశ్వర్లు, పార్థసారథి, మురళి, గోపాల్, ఎంజె ప్రసాద్, వారి కార్యవర్గ సభ్యులు పాల్గొని ధర్నా కార్యక్రమం విజయవంతం చేశారు.






## నూతన క్లబ్ అధ్యక్షునిగా నూకల సురేంద్ర

చీమకుర్తి, మేజరన్యూస్: వాసవి క్లబ్ గ్రేటర్ చీమకుర్తి నూతన క్లబ్ అధ్యక్షునిగా నూకల సురేంద్ర కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం చీమకుర్తి ఆర్య వైశ్య నాయకుల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైన నూకల సురేంద్ర కుమార్‌కు వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ వేమూరి నాగేంద్ర ప్రసాదరావు చేతులమీదుగా నియామక పత్రం అందచేశారు. కార్యక్రమంలో చీమకుర్తి ఆర్య వైశ్య నాయకులు శిద్దా సుధాకర్, మద్ది వెంకటరావు, నూనె హేమసుందర్, దుడ్డు రంగనాయకులు తదితరులు పాల్గొని సురేంద్ర కుమార్‌ను అభినందించారు. నూకల సురేంద్రను ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ శిద్దా సూర్యప్రకాశరావు ప్రత్యేకంగా అభినందించారు.



## మాతా అన్నపూర్ణేశ్వరిదేవి కాశీనాయన ఆశ్రమంలో అన్నదానం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని వై.చెర్లోపల్లి మోట్ల మల్లికార్జునపురం నందు మాత అన్నపూర్ణేశ్వరి దేవి, కాశి నాయన ఆశ్రమంలో గత ఆరు సంవత్సరముల నుండి నిత్య అన్నదాన కార్యక్రమం జరుగుతున్నది. అంతేకాదు రోజు అన్నదానం జరుగుతుంది. భక్తులు, శివ స్వాములు బోజనము చేయటానికి సరైన సౌకర్యము లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆశ్రమ కమిటీ సభ్యులు దాతల సహాయంతో భోజనశాల నిర్మాణము చేయుచున్నారు. భోజనశాల నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయసహకారాలు అందించాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ నిర్మాణ కార్యక్రమానికి ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తారని మాత అన్నపూర్ణేశ్వరి దేవి, కాశి నాయన ఆశ్రమానికి దాతలు ముందుకు వచ్చిన కోటపాటి రామ సుబ్బారెడ్డి మార్కాపురం ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రూ.25వేలు, తిరుమల రెడ్డి, చెన్నారెడ్డి, చిన్న కిచ్చారెడ్డి, మార్కాపురం వాస్తవ్యులు రూ 20116లు, దొడ్డ కేశవరెడ్డి మద్దలకట్ట గ్రామ వాస్తవ్యులు రూ.12 వేల రూపాయలు భోజనశాల నిర్మాణానికి అందించినందుకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు





బాపట్ల, మేజర్‌న్యూస్: వ్యాసరచన పోటీలు విద్యార్థులలో విషయపరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడతాయని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు చెప్పారు. రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో యువజన వారోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు విద్యార్థులకు సోషల్ మీడియా పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మొదటిరోజు డ్రాయింగ్, రెండవ రోజు బాలికలకు స్లో సైక్లింగ్, మూడోరోజు బాలురకు స్లోసైక్లింగ్, నాలుగవ రోజు వ్యాసరచన ఫోటోలు నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలలో గెలుపొందిన అభ్యర్థులకు 17వ తేదీ రోటరీ కళ్యాణ మండపం నందు రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరు గుతుందన్నారు. ఈ పోటీల్లో విజయం సాధిం చిన విద్యార్థిని విద్యార్థులు ముమ్ముందు జిల్లా, రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, బాపట్ల జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు కావాలని కోరారు. అనంతరం కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్ర సాద్ మాట్లాడుతూ రోజువారి జీవనసరిలో సోషల్ మీడియా భాగంగా మారింది వ్యాపా రాలు విద్యా ఉద్యమాలు రాజకీయాలపై అది గణనీయ ప్రభావాన్ని చూపుతుంది. సామాజిక మాధ్యమాలు మాధ్య మాల రంగాల్లో కొత్త అవకాశాలను ఆవిష్కరిం చాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ బాపట్ల కోశాధికారి కొత్త సుబ్బారావు, యువజన వారోత్సవాల చైర్మన్ ఎస్ రమేష్ బాబు, సీనియర్ సభ్యులు ఇ. హరిబాబు, బూర్లే రామసుబ్బారావు, జేవి కృష్ణారావు, కె ఉపేంద్ర గుప్త, జిట్టా శ్రీనివాస రా,వు కొల్లా శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి(ఖాసిం), పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యా యులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 108 ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్‌లో ఉద్యోగులుగా పని చేస్తున్న ఈ.యం.టి, పైలెట్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రతి ఉద్యోగికి జీతాన్ని అదనంగా నెలకు రూ.2వేలు పెంచడంతో పాటు, 5 నుండి 10 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకొన్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్గ్రేడేషన్ చేస్తాం అనే విధంగా ప్రకటనను వెలువర్చడం జరిగింది. దీనితో ఉద్యోగులందరు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఆన్ డ్యూటీ సమయంలో 'థాంక్యూ సీఎం' 'థాంక్యూ భవ్య హెల్త్ సర్విసెస్' అంటూ ప్లే కార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా 108 జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి వెన్నా గాలిరెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో బాధితులకు మరింత మెరుగైన సేవలను అందిస్తామని, భవ్య హెల్త్ సర్విసెస్ సంస్థకు వెన్ను దన్నుగా నిలుస్తు, మంచి పేరును తేవడానికి ప్రతి ఉద్యోగి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రంలో ఈఎంటి ఆదినారా యణ,పైలెట్ దూపాటి శ్రీను పాల్గొన్నారు.



## యు.ఎఫ్.ఎస్ సర్వేను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కామేపల్లి వారి పాలెం ఎస్సీ కాలనీ నందు శుక్రవారం సచివాలయ సిబ్బంది చేపడుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను డిప్యూటీ ఎంపీడీవో ( జి.ఎస్. డబ్ల్యూ. ఎస్. ఆఫీసర్) పి.రవికుమార్ పరిశీలించారు. శానిటేషన్, ఐవిఆర్ఎస్ కాల్స్‌పై ప్రజలకు డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ అవగాహన కల్పించారు. ఇళ్ల పన్నులను చెల్లించి గ్రామ అభ్యున్నతకు నడుం బిగించాలని డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అభివృద్ధి అధికారిణి ఎన్.శ్రీకళ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వై.యస్ షర్మిలను కలిసిన రాష్ట్ర పిసిసి సెక్రెటరీ గంటా అంజిబాబు

బాపట్ల, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని షర్మిల తో మాట్లాడిన గంటా అంజిబాబు. శుక్రవారం ప్రకాశం జిల్లా సంతనూతలపాడు విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలాను మర్యాదపూర్వకంగా కలిసిన పిసిసి సెక్రెటరీ గంట అంజిబాబు. పార్టీలో ఉన్న సీనియర్ నాయకులను కలుపుకుంటూ పార్టీ కోసం రాబోయే రోజుల్లో తనదైన శైలిలో మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు షర్మిల తో అంజి బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ధోనిపూడి దేవరాజు, సేలం సాగర్, చింతా బాబురావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో ముగిసిన మూడ్రోజుల ఐడియాథాన్



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి చీరాలలో గత 3 రోజులుగా నిర్వహిస్తున్న ఐడియాథాన్ విజయవంతముగా ముగిసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటలో శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగము వారి ఆధ్వర్యములో 3 రోజుల పాటు బి.టెక్ 2వ సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు ఇన్నోవర్సిటి, విజయవాడ వారి సహకారముతో ఐడియాథాన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెస్సర్, హాచ్లాబ్ రీసర్చ్ సెంటర్ సీఈఓ డాక్టర్ కె రాజశేఖర్ పాల్గొని ఐడియాథాన్ పై తన సం దేశాన్ని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ ఆయనను దుశ్శాలువాతో సత్కరించి మెమెంటో అందించారు. ఈ వర్క్ షాపులో ఇన్నోవర్సిటి నుండి ఆర్. గోపికృష్ణ, వాహబ్, ఎ, హేమంత్, ఎ. హర్షవర్ధన్ పాల్గొని విద్యార్థులు సమకాలీన సమస్యలకు, విన్నూతన ముగా ఉండి సామాన్యప్రజలకు అందుబాటులో ఉండే పరిష్కారాలను కనుగొనటములో విద్యార్థులకు పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ డి. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఈ పోటీలలో విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడి వివిధ సమస్యలను, వాటి పరిష్కారాలకు సంబంధించి చార్టులను, పవర్ పాయింట్ ప్రోగ్రామ్లను ఉత్సాహముగా తయారు చేసినట్లు తెలిపారు. తెలిపారు. ఈ ఐడియాథాన్ కు ఆర్. హరీష్ కన్వీనర్ గా వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమములో డా. సి. సుబ్బారావు, డైరక్టర్ (అక్రిడిటేషన్స్), వి. దొరనాగ సాయినాద్, చార క్టర్ (అడ్మినిస్ట్రేషన్), వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 15న కమ్మవారి సత్రంలో అన్నదానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 15వతేది ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం సమీపం లోని నారాయణస్వామి కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రం నందు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నారాయణస్వామి ట్రస్టుబోర్డు మాజీచైర్మన్, అన్నదాన సత్రం ప్రతినిధి పాములపాటి మాధవప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నుండి అర్ధరాత్రి వరకు భక్తులకు ప్రజలకు భోజన వితరణ చేయనున్నట్లు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాధవప్రసాద్, అన్నదాన కమిటీ ప్రతినిధులు తెలిపారు.